1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | మార్చి 10, 2025 | www.navatelangana.com

యువకుడిపై కత్తితో దాడి

- పోలీసులను ఆశ్రయించిన తల్లి

నవతెలంగాణ-నవాబ్ పేట

మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన సాయికుమార్ అను యువకుడు అదే గ్రామానికి చెందిన అప్పని పద్మపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని పద్మ కొడుకు విజయ్ కుమార్ గమనించి సాయికుమార్ పై వాగ్వివాదానికి దిగాడు. సాయికుమార్ ప్రతిఘటించి విజయ్ కుమార్ పై కత్తితో దాడి చేసిన సందర్భంగా విజయ్ కుమార్ తీవ్ర గాయాల పాలవడంతో 108 వాహనంలో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా తల్లి అప్పని పద్మ కొడుకు విజయ్ కుమార్‌పై కత్తితో దాడి చేసిన సందర్భంగా పోలీస్ స్టేషన్లో సాయికుమార్ పై ఫిర్యాదు చేసింది.తన కొడుకు విజయ్‌కుమార్ పై దాడి చేసిన సాయికుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ సందర్భంగా పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

దేపల్లెలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ



నవతెలంగాణ-నవాబ్ పేట

మండల పరిధిలోని దేపల్లె గ్రామం మోడల్ విలేజ్ గా ఎంపికైన సందర్భంగా ఆ గ్రామంలో 100కు పైగా ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక చేసిన సందర్భంగా ఆదివారం ఎంపికైన లబ్ధిదారుల ఇండ్లకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య,ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రణాళికాబద్ధంగా కొలతలతో భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు సరైన సమయంలో ఇండ్లు నిర్మించుకుంటే తమ అకౌంట్లో డబ్బులు జమవుతాయని నాణ్యతతో కూడిన ప్రమాణాలతో ప్రభుత్వ ప్రతి పాదనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలిచిందన్నారు. దేపల్లి గ్రామం అభివృద్ధిలో వెనుకబడిన సందర్భంగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామాన్ని ఎంపిక చేసి ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామం అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. దానికి గ్రామ గ్రామస్తులు సహకరించి గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ నరసింహ మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ ,మైసమ్మ దేవాలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి మాజీ జిల్లా యువత అధ్యక్షుడు వాసు యాదవ్,మండల నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ రాములు, యువత అధ్యక్షులు నీలకంఠం రమేష్ గౌడ్, మైనుద్దీన్, అమరేష్ యండీ విశ్వనాథ్ గౌడ్, షఫీ కొల్లి నర్సింలు,చిర్ప సత్యం, కాటమయ్య గౌడ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-గండీడ్

మండలంలోని సాలార్ నగర్ గ్రామంలో రూ.5 లక్షలతో చేపడుతున్నసీసీ రహదారి నిర్మాణ పనులను ఆదివారం బీజేపీ మండలాధ్యక్షుడు విజయ్ కుమార్ గ్రామస్తులు కలిసి ప్రారంభించారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం వారి నిధులతో రహదారి పనులకు భూమి పూజ చేశారు.గ్రామాల అభివృద్ధి బీజేపీ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు.కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, ఉపాధ్యక్షులు భద్రేశ్వర్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సంటెం వెంకటయ్య,బూత్ అధ్యక్షులు కృష్ణ,కార్యకర్తలు,గ్రామస్తులు శ్రీనివాస్,అంజయ్యగౌడ్,బంటు నర్సింలు,జోగు రాములు,పాల్గొన్నారు

శాంతికుమార్ కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ తండ్రి బండారి లక్ష్మణ్ అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు ఉన్నారు.

అటు పెళ్లి..ఇటు క్రికెట్ మ్యాచ్

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలంలోని పెద్దరేవల్లి గ్రామంలో ఓ పంక్షన్‌హాల్‌లో ఆదివారం పెళ్లి జరిగింది. ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా.. పెళ్లికి వచ్చిన క్రికెట్ అభిమానులు పెళ్లిలోఏర్పాటు చేసిన భారీ స్ర్కీన్‌పై క్రికెట్ మ్యాచ్‌ను ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా పలువురు క్రికెట్ అభిమానులు మాట్లాడుతూ ఆదివారం కచ్చితంగా న్యూజీలాండ్‌పై భారత్ భారీ స్కోర్‌తో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ- బాలానగర్

దేవరకద్ర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం శ్రీనివాస గార్డెన్ ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం అయ్యారు.40 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకుని, ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రామాచారి, శ్రీనివాస్ రెడ్డి, పీఈటి వెంకటయ్య,అబ్దుల్ గని, లక్ష్మణరావు, బుచ్చిరెడ్డి, కె.బి.నరసింహులు గౌడ్,మాధవ రెడ్డి,పాటు పలువురి ఉపాధ్యాయుని ఉపాధ్యా యులకు, ఘనంగా సత్కరించారు.సందర్భంగా విద్యార్థి దశలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పట్నం చేన్నయ్య, ఆలంపల్లి ప్రకాష్, స్టేషన్ వెంకటేష్, బిలకంటి వీరేష్, భాస్కర్ గౌడ్, కొండాపురం చంద్రశేఖర్, డోకూర్ మధు గౌడ్, పుట్టపల్లి ప్రభాకర్, శ్రీను, పడమటి సుధాకర్ రెడ్డి, నందు, బాలస్వామి, యాదమ్మ తిమ్మయ్య , శ్యాంసుందర్ చారి, ఏఎస్ఐ బుచ్చన్న,బుచ్చన్న హేమలత, కృష్ణమూర్తి,సుదర్శన్, శ్యాంసుందర్, కృష్ణమోహన్, శ్రీనివాస్ చారి, సత్తి, రమేష్, హేమలత, అరుణ,పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రమేష్‌కు ఇండియన్ ఐకాన్ అవార్డు



నవతెలంగాణ-గండీడ్

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన రాయిని రమేష్ విశ్వ ఆర్ట్స్ సంస్థలో పని చేస్తున్నాడు.ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశ్వ ఆర్ట్స్ సంస్థ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థలో పనిచేస్తున్న మండలానికి చెందిన రాయిని రమేష్ కి ఇండియన్ ఐకాన్ అవార్డు సంస్థ తరపున అందజేశారు.అవార్డు అందుకున్న రమేష్ ను గ్రామస్తులు అభినందించారు. మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

బయటపడిన మృతదేహం

- ఇంజనీర్ గురుప్రీత్ సింగ్ మృతదేహంగ గుర్తించిన కార్మికులు
- గుండె పగిలే వార్త తెలిసి విలవిలలాడుతున్న కుటుంబాలు
- కుళ్ళి నుజ్జయిన మృతదేహం
- ఇంకొన్ని మృతదేహాల కోసం అన్వేషణ
- టీబీఎం తొలగిస్తే పైకప్పు కూలి అవకాశం
- అందుకే సాంకేతికంగా ముందుకెళుతున్న రెస్క్యూ టీం

రాత్రి పగలు తేడా లేకుండా వేలాదిమంది రెస్క్యూ టీం సభ్యులు అధికారుల పర్యవేక్షణలో 16 రోజుల క్రితం ప్రమాదానికి గురైన ఈ ఎస్ఎల్ బీసీ సొరంగంలో. కార్మికుల ఆచూకీ కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఆదివారం కేరళ నుంచి రప్పించిన కడావర్ డాగ్స్ ఎన్‌డిఆర్ ఎఫ్ ఆర్మీ నేవీ బృందాల సమిష్టి కృషితో ఆదివారం సాయంకాలనికి ఒక మృతదేహం లభించింది. లభించిన మృతదేహం ఇంజనీర్ గురుప్రీత్ సింగ్ గా గుర్తించారు. ఈ మృతదేహం పక్కనే మరికొంతమంది కార్మికుల మృతదేహాలు ఉండొచ్చనే అభిప్రాయంతో తవ్వకాలను ముమ్మరం చేశారు. కార్మికులను సజీవంగా బయటకు తేవాలన్న తపనతో శ్రమించిన రెస్క్యూటీవ్ శ్రమ వధా అయ్యింది. సొరంగంలో కార్మికులు శవాలుగా బయటకు వస్తున్నాడంతో కార్మిక కుటుంబాలు గొల్లుమంటున్నాయి.16 రోజులుగా తమ బిడ్డలు సజీవంగా వస్తారని ఆశించిన కుటుంబాలకు నిరాశ మిగిలింది.







నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

స్వరంగ ప్రాంతంలో విశాల చాలు అలుపుకున్నాయి. సొరంగంలో చిక్కుకున్న కార్మికులంతా ఎల్లప్పుడూ కలిసి ఉండే వారిని చనిపోయే ముందు సైతం కలిసి చనిపోయారని కార్మికులు కన్నీరు మున్నీరవుతున్నారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ -1 లో జరిగిన ప్రమాదకర సంఘటన సహాయక చర్యలను రాష్ట్రప్రభుత్వం ముమ్మరం చేసింది.రాష్ట్ర విపత్తు నిర్వాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ నేతత్వంలో రక్షణ ,సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ఈ ఆదివారంతో ఎస్ఎల్‌బీసీ సంఘటన జరిగి 15 రోజులు దాటి 16 వ రోజుకు చేరింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర,కేంద్ర విపత్తు నిర్వహణ సంస్థలు,ఎన్‌జిఆర్ఐ,డాగ్ స్క్వాడ్ అన్ని బృందాలు ప్రమాద సంఘటనలో జాడ తెలియకుండా పోయిన కార్మికులు, ఇంజనీర్ల కోసం అహర్నిశలు అవిశ్రాంత కృషి చేస్తున్నాయి.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల ఆదేశాలమేరకు రోజు రోజూకు సహాయక చర్యలను ముమ్మరం చేస్తున్నారు.సంఘటనలో జాడ తెలియ కుండా పోయిన ఇంజనీర్లు, కార్మికుల ఆచూకీ కోసం ప్రయత్న లోపం లేకుండా చర్యలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఒక ఇంజనీర్ గురుప్రీత్ సింగ్ మృతదేహం బయటకు రావడంతో మిగతా వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

ఇందులో భాగంగా రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ ,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీలు వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఎస్ఎల్ బీసీ టన్నెల్ నిర్మాణ సంస్థ జయప్రకాష్ ప్రతినిధి ప్రవీణ్ సింగ్ లు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద పరిస్థితులపై మరోసారి సమీక్షించారు.

గుండె పగిలే రోదన

దోమల పెంట ఎస్ఎల్బీసీ సొరంగ ప్రాంతంలో గుండె పగిలే విధంగా కార్మికుల మృతదేహాలు బయట పడుతున్నాయి. మృతదేహాలు కనిపిస్తుండడంతో మిగతా కార్మికుల గుండె ద్రవించక పోతుంది. సజీవంగా తేవాలనుకున్న రెస్క్యూటీవ్ సభ్యుల శ్రమ వృధా అయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటు అధికారులు అటు కార్మికులు మతుల కుటుంబ సభ్యులలో. విషాదఛాయలు అలుముకున్నాయి. గుండె పగిలే వార్త తెలిసి కన్నీరు మున్నీరవుతున్నారు. ఇంజనీర్ గురుప్రీత్ సింగ్ రాబిన్ ఇండియా ఆపరేటర్‌గా పని చేస్తున్నారు. టీబీఎం పై మట్టిపడి శకలాల కింద ఇంజనీర్ ఇరుక్కుని చనిపోయారు. ఆదివారం తొలి మృతదేహం బయటపడడంతో మిగతా వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.గ్యాస్ కట్టర్‌తో ఇనుప రాడ్లను తొలగించి ఒక్కొక్కరిని బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గురు ప్రీత్ మృత దహాన్ని ఆయన చేతికి ఉన్న కడంతో గుర్తించారు.

రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఆదివారం ఒక మృతదేహం లభించడంతో మిగతా వారి ఆచూకీ తెలుసుకొని బయటికి తీసుకొచ్చే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. రెండు రోజుల్లో ఎస్ఎల్బీసీ సొరంగం ఆపరేషన్ పూర్తయ్యే అవకాశాలున్నాయి. అంతేకాదు రాష్ట్ర ప్రభుత్వం కుటుంబాలకు తగిన పరిహారం ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి.



రైతులకు తుంపర సేద్యం పైపుల పంపిణీ



నవతెలంగాణ- నవాబ్ పేట

మండలానికి 71 మంది రైతులకు తుంపర సేద్యం పరికరాలను 75శాతం సబ్సిడీతో 25 పైపులు 5 స్పింకులర్లను కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రయ్య ,హార్టికల్చర్ ఆఫీసర్ మహేందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రామచంద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ పరికరాలను అందజేస్తూ ఆర్థికంగా అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హర లింగం ముదిరాజ్ మైసమ్మ దేవాలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మండల నాయకులు రమేష్ గౌడ్, వాసు యాదవ్ రవిందర్ రెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, బంక వెంకటయ్య, కొల్లి నర్సింలు, చిర్ప సత్యం,నీలకంఠం కాటమయ్య సత్యం గౌడ్, తిరుపతయ్య ,మైనద్దీన్, మల్లేష్, గోపాల్ యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: సీఐటీయూ



నవతెలంగాణ- మహమ్మదాబాద్

గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ వెంక టయ్య కుటుంబాన్ని ప్రభు త్వం ఆదుకోవాలని సీఐ టీయూ జిల్లా ప్రధాన కార్య దర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. గత నెల రోజుల క్రితం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా పని చేస్తున్న వెంకటయ్య ట్రాక్టర్ పైనుంచి కింద పడి కాలు విరిగిపోయింది. ఆదివారం తన నివాసంలో వెంకటయ్యను ఆయన పరామర్శించి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తూ ట్రాక్టర్ పై నుంచి కింద పడితే అధికారులు ఇప్పటివరకు స్పందించలేదన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రమ్మ, శివ,రాములు తదితరులు పాల్గొన్నారు.

2028 లో తెలంగాణలో బీసీ సీఎం కావడం ఖాయం

- జెండాలు మార్చే రెడ్డిలకు నా నైతికత గురించి మాట్లాడే హక్కు లేదు
- బీసీ జేఏసీ కోసం త్వరలో కమిటీ ఏర్పాటు
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే నాలుగేళ్లలో బీసీలదే రాజాధికారం రాబోతుందని,2028 లో బీసీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. మహబూబ్నగర్ పట్టణంలోని రౌండ్ గార్డెన్లో ఆదివారం తీన్మార్ మల్లన్న టీం, బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ రాజకీయ చైతన్య సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్లన్నకు మాట్లాడుతూ పాలమూరు బీసీలు ఎర్ర సత్యమన్న, పండుగ సాయన్న వారసులమని,పాలమూరు గడ్డపై పుట్టిన సింహం ఎర్ర సత్యంను అగ్రవర్ణకులాలే మట్టు పెట్టాయని ధ్వజమెత్తారు.ఉమ్మడి పాలమూరు జిల్లా వాసులైన సీఎం రేవంత్ రెడ్డి,డీకే అరుణ,యెన్నం శ్రీనివాస్ రెడ్డిలు తమ స్వలాభం,అధికారం కోసం ఎన్ని పార్టీలైన మారుతారని అన్నారు.జనాభాలో 60 శాతం వున్న బీసీలకు దామాషా ప్రకారం పదవులు కావాలని ఆయన ప్రశ్నించారు.ఈ జిల్లా వాసులైన ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి, షాద్‌నగర్ ఎమ్మెల్యే రజక వీర్లపల్లి శంకర్ కు ఇంకా మంత్రి పదవులు ఎందుకు రాలేదని నిలదీశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను కోటీశ్వరులను చేస్తానని ప్రగల్బాలు సృష్టిస్తున్నారని,అప్పులను బీసీలకు పంచి ఆస్తులను మాత్రం అగ్రకులాలు పంచుకుంటున్నాయని ఎద్దేవా చేశారు.మహిళలకు ముద్ర లోన్ల పేరుతో మొత్తం 2000 కోట్ల రూపాయ లు లోన్లు పంచి అందులో 1400 కోట్లు అగ్రకులస్తులే పంచుకొని పేదలకు 600 కోట్లు మాత్రమే పెంచాయని దుయ్యబట్టారు.నూటికి 62 ఉన్న మనకేమో 600 కోట్లు పంచిపెట్టి నూటికి ఏడుగురు లేని వారికి 1400 కోట్లు ఎలా పంచుతారని,సీఎం రేవంత్ ఎవరిని కోటీశ్వరులను చేస్తావని నిలదీశారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారం కోసం మీ తీన్మార్ మల్లన్న తెగించి కొట్లాడి భరి గీసి నిలబడ్డాడని,డబ్బులకు మరి దేనికి లొంగకుండా బీసీ బిడ్డల బ్రతుకులు మారాలని ప్రజాక్షేత్రంలో ఉన్నానని తీన్మార్ మల్లన్న చెప్పుకొచ్చారు.బీసీలు ఎవ్వారు కూడ అధైర్య పడుద్దని,బీసీల నిదానంతో వాటా దక్కించుకుందామన్నారు. ఎంబీసీ కులాలను కూడా కడుపులో పెట్టుకొని పోరాటం కొనసాగించి 15 సీట్లు గెలిపించుకొని అసెంబ్లీలో కూర్చోబెట్టాలన్నారు.పాలమూరులో బీసీ జనాభా ఎక్కువ ఉందని రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ జిల్లాలో కూడా బీసీ జేఏసీ ఏర్పాటు చేసి కమిటీలు వేయబోతున్నామని చెప్పారు.దీంతోపాటు బీసీ యువత,టీచర్,ఉద్యోగ,మహిళ విభాగాలన్నింటిని ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఈ కమిటీలతో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు కార్యచరణ రూపొందించామని పేర్కొన్నారు. పాలమూరు జిల్లాలో ప్రతి ఇంట్లో బీసీ నినాదం బయటకు వచ్చి తెలంగాణ ఉద్యమాన్ని తలదన్నే విధంగా బీసీ ఉద్యమాన్ని లేవనెత్తాలని సూచించారు.తీన్మార్ మల్లన్నకు రెడ్డిల ఓట్లు వద్దు అనే దమ్ముంది కానీ రెడ్డిలకు బీసీల ఓట్లు వద్దనే దమ్ముందా అని ప్రశ్నించారు. కొడంగల్ లో రేవంత్ రెడ్డి ఎలాంటి ఉద్యమం చేయలేదన్నారు. తనకు ఎన్ని డబ్బులు ఆశచూపినప్పటికీ దేనికి లొంగకుండా బీసీ నినాదం కోసం కొట్లాడుతున్నానని మల్లన పేర్కొన్నారు. జనాభాలో 8 శాతం వున్న మీరు మమ్మల్ని పాలిస్తే 2 కోట్ల జనాభా వున్న బీసీలు ఎలాంటి పరిపాలన చేయాలో చేసి చూపిస్తామని దుయ్యబట్టారు.జనాభాలో 8 శాతం వున్న మీరు మమ్మల్ని పాలిస్తే 2 కోట్ల జనాభా వున్న బీసీలు ఎలాంటి పరిపాలన చేయాలో చేసి చూపిస్తామని దుయ్యబట్టారు... పాలమూరు బీసీలు ఎర్ర సత్యమన్న, పండుగ సాయన్న వారసులమని చెప్పారు... వచ్చే ఎన్నికల్లో 15 మంది బీసీ నాయకులు అసెంబ్లీలో అడుగుపెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర సమన్వయకర్త వట్టే జానయ్య యాదవ్,బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ జేఏసీ రాష్ట్ర సమన్వయకర్త సంగెం సూర్యారావు, తీన్మార్ మల్లన్న టీం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్,బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్,బీసీ జేఏసీ నాయకుడు మైత్రి యాదయ్య,వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. .





నిప్పంటుకుని వృద్ధిరాలు మృతి

నవతెలంగాణ -మహబూబ్‌నగర్

ప్రమాదవశాత్తు ఓ వృద్ధిరాలు మృతి చేందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింత కుంట మండలంలోని ఉంద్యాల గ్రామంలో చోటు చేసుకున్నది.ఎస్ఐ రామ్‌లాల్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ఉంద్యాల గ్రామానికి చెందిన గొల్ల వెంకట్మ (65).తన ఇంటి ముందు చెత్తాచెదారం అంతా ఊడ్చీ చెత్తకుప్పకు నిప్పంటిచగా ప్రమాదవశాత్తు ఆ వృద్ధిరాలి చీరాకు అంటుకుంది.దీంతో తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ మృతి చేందారని తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ జడ్చర్ల

జడ్చర్ల మండలం కిష్టారం గ్రామ మాజీ సర్పంచ్ నరసింహులు అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంలో భాగంగా నేడు జడ్చర్ల మండల సర్పంచుల ఆధ్వర్యంలో నర్సింహులు భార్య సుమతి గారికి 85,000/- రూపాయలు అందజేయడం జరిగింది, సర్పంచుల సంఘం తరపున గతంలో కూడా జిల్లాలో కొందరు సర్పంచులు మరణించినప్పుడు కూడా సర్పంచుల సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ తెలియజేశారు, భవిష్యత్తులో నరసింహులు కుటుంబానికి అన్ని విధాలుగా అందుబాటులో ఉండి తోడ్పాటు అందిస్తామని మాజీ సర్పంచులు తెలిపారు. గ్రామ సర్పంచ్ గా కిష్టారం నరసింహులు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామంలో మంచి పేరు తెచ్చుకోవడం జరిగింది అని సర్పంచులు గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సర్పంచులు పెద్దపల్లి మల్లేష్ యాదవ్, చిన్నపల్లి తిరుపతమ్మ, నెక్కొండ శ్యామల ఆంజనేయులు పాల్గొన్నారు

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ నవాబ్ పేట..

మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామం నుండి కొండాపూర్ రోడ్డు వైపు వస్తున్న ఇసుక ట్రాక్టర్ అనుమతి లేకుండా వెళ్తుండగా కానిస్టేబుల్ అశోక్ గౌడ్ హెూంగార్డు గులాం హుస్సేన్ లు పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పచెప్పారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ నెంబరు ఏపీ22జీ4687 గల వాహనం యాజమాని మెగావత్ గొనియా నాయక్ తండ్రి సొమ్లా నాయక్ పై కేసు నమోదు చేసి తహసిల్దార్ కు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఫిల్టర్ ఇసుక సరఫరా చేసే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు.

కొడుకుపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -నవాబ్ పేట

మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో బక్క పద్మ తన కొడుకు సాయి కుమార్ పై అకారణంగా కొందరు వ్యక్తులు అదే గ్రామానికి చెందిన దేవయ్య అతని కొడుకు విజయ్ కుమార్ స్నేహితులు గోవర్ధన్, మధు ,శివప్రసాద్ లు దాడి చేశారని తెలిపారు.గాయపరిచారని దాడికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులు ఆశ్రయించింది. ఈ సందర్భంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ బాలానగర్.

బాలానగర్ మండల పరిధిలోని ఒడిత్యాల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 2013. 14 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు కలయికతో వారి వారి సంతోషాన్ని వ్యక్తం పరుచుకున్నారు

కొనసాగుతున్న సీపీఎం ఇంటింటి సర్వే



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే కార్యక్రమం మూడో రోజు ఆదివారం కొనసాగుతుంది. ఈ సందర్భంగా సీపీఎం గ్రామ కన్వీనర్ బాలగౌడ్ మాట్లాడుతూ అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రుణమాఫీ, రైతు భరోసా, గృహలక్ష్మీ పథకం సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. సర్వేల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. గ్రామాల్లో పథకాల కోసం ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు వి.కృష్ణయ్య, నాగరాజు, గ్రామ నాయకులు రంగస్వామి, వెంకట, మేస్త్రీ కృష్ణయ్య ,పరమేష్, సురేష్, మహిళా సంఘం నాయకురాలు రాణి,హోలేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువ విజ్ఞాన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

యువ శాస్త్రవేత్తలను తయారు చేయాలని ఉద్దేశంతో ఇస్రో చేపట్టిన యువ విజ్ఞాన్ కార్యక్రమానికి 2024 ఫిబ్రవరి నుండి 23 మార్చ్ 2025 వరకు 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోందని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. యువ సైంటిస్టుల పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రోత్సాహక విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు సాక్ అహ్మదాబాద్, ఐఐఆర్ఎస్ డెహ్రాడూన్, ఎస్‌డిఎస్‌సి శ్రీహరికోట, విఎస్ఎస్‌సి తిరువనంతపురం, యుఆర్ఎస్ బెంగళూరు, నీసాక్ షిల్లాంగ్ మరియు ఎన్ఆర్ఎస్‌సి హైదరాబాద్ కేంద్రాలలో అంతరిక్షం సాంకేతిక, అంతరిక్ష శాస్త్రం పైన అవగాహన, అంతరిక్ష శాస్త్ర అనువర్తనాల పైన ప్రాథమిక జ్ఞానం అందించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాసులు ఫోన్ నెం. 9394574814ను సంప్రదించాలని పేర్కొన్నారు.

వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ



సంతకాలు సేకరిస్తున్న చేస్తున్న ఎన్‌పీఆర్డీ నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలో ఆదివారం ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో వికలాంగుల సమస్యలపై సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ఈ బడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం నిధులు కేటాయించాలని, స్థానిక సంస్థలో ప్రాతినిధ్యం కోసం చట్ట సాధనకై దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, మండల, జిల్లా పరిషత్‌లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మండల కేంద్రాలు, గ్రామాల్లో సంతకాల సేకరణ చేపడ్తునట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-వీపనగండ్ల



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఎస్.రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాలన ఏర్పడి అప్పటి నుంచి రాష్ట్ర ప్రజ లకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేయడం జరు గుతుందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో దొరల పాలన నుండి విముక్తి పొందిందన్నారు. గత ప్రభుత్వంలో ధరణి భూ సమస్యలు పెండింగ్లో ఉన్నాయన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. అందులో భాగంగానే భూభారతి చట్టం రూపక కల్పన చేయడం జరుగుతుందన్నారు రైతులకు ఎన్నో రకాల భూ సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీలు, నిర్మాణం కోసం పనులు ప్రారంభం జరుగుతుందన్నారు. మండలంలో ఆయా గ్రామాల లింకు రోడ్లు పెండింగ్‌లో ఉన్న అసంపూర్తి రోడ్లను పూర్తి చేయడం జరుగుతుందన్నారు, ఉచిత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, ఆరు గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో మండలాన్ని అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

నిధులు మంజూరుపై ఎంపీ హర్షం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు రూ.11 వేల కోట్ల నిధులను ప్రభుత్వం జీవో నెంబర్ 56 ద్వారా మంజూరు చేసినందుకు గాను ఆదివారం నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాక

నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత పట్టణ, మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గాను మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, రాష్ట్ర కల్లుగీత చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సోమవారం వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే.మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు ఉదయం మండల పరిధిలోని చంద్రగడ్ లిఫ్ట్‌ను ప్రారంభిస్తారని, 11 గంటలకు తాసిల్దార్ కార్యాలయంలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాలకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పరీక్షా కేంద్రాల్లో గడియారాలు ఏర్పాటు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీకృష్ణ ఆదేశాను సారం జిల్లాలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో గోడ గడియారాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి చేతి గడియారాలను అనుమంతించక పోవడంతో సమయం తెలియక ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున ప్రతి హాలులో గోడ గడియారాలను అమర్చినట్లు తెలిపారు.

జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

అఖిలపక్ష ఐక్యవేదిక గౌరవ సలహాదారు, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాములుకు ఆదివారం అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంఘం నాయకులు యాదయ్య, శ్యామల సురేష్, స్టాలిన్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

మదనాపురం: మండలం కరివేన గ్రామానికి చెందిన ఆత్మకూర్, మందనాపురం మండలాల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్, మండల కాంగ్రెస్ నాయకులు కరివేన బాబు నాయక్, సాయి రెడ్డి, శివ రాములు, రాములు, చరణ్, ఆంజనేయులు, కరివేన గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఇన్చార్జితో తప్పని తిప్పలు

- నాలుగు వారాలుగా కార్యాలయంవైపు మళ్లి చూడని లేబర్ అధికారి
- ఆపరేటర్‌తోనే కాలం వెళ్లదీస్తున్న వైనం



జిల్లా కార్యాలయంలో ఆపరేటర్‌తో మాట్లాడుతున్న లబ్ధిదారులు (ఫైల్)

నవతెలంగాణ- వనపర్తి

సామాన్య కూలీల నుంచి ప్రతి కంపెనీలో పని చేసే ఉద్యోగి వరకు వివిధ అవసరాల రీత్యా ప్రతి రోజూ జిల్లా లేబర్ కార్యాలయానికి ఫిర్యాదుదారులు వస్తుంటారు. జిల్లా కార్యాలయంలో అసిస్టెంట్ అధికారితో ప్రభుత్వం సేవలను అందిస్తుండగా ఆయన వారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే కార్యాలయానికి వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదుదారులు అంటున్నారు. ప్రతి రోజూ కార్యాలయానికి వస్తున్నా ఆపరేటర్ తప్పా అధికారులు మాత్రంకలవడం లేదంటున్నారు. గత నాలుగు వారాలుగా ఇన్చార్జి అసిస్టెంట్ లేబర్ అధికారి కార్యాలయానికి రావడం లేదని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి సముదాయ కార్యాలయం రెండవ అంతస్తులోని అసిస్టెంట్ లేబర్ అధికారి (ఏఎల్ఓ) కార్యాలయం ఉంది. కార్యాలయం అధికారి ఇక్కడ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నాడు. వారానికి ఒకటి రెండు రోజులు ఇక్కడ విధులు నిర్వహిస్తూ బాధ్యతలను నిర్వర్తిస్తున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా ఇన్చార్జి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో కార్యాలయం చుట్టూ తిరిగి విసిగిపోతున్నట్లు చెబుతున్నారు. నెలరోజులుగా అధికారి ఆఫీసుకు రాకపోవడంతో వందల కొద్దీ క్లైమ్‌లు పెండింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. రోజువారీగా తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన భవన నిర్మాణ కార్మికుల సమస్య లు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయంలో పడుతున్నామని కార్యాలయానికి వచ్చిన లబ్ధిదారులు వాపోయారు. జోగులాంబ గద్వాల జిల్లాకు రెగ్యులర్ అధికారిగా వేణుగోపాల్, వనపర్తి జిల్లాలో ఇన్చార్జిగా ఉన్నప్పటికీ సక్రమంగా కార్యాలయానికి రావట్లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్చార్జిగా వనపర్తికి ఉన్న ప్పటికీ. నెల రోజులుగా వనపర్తి లేబర్ కార్యాలయానికి రాకపోవడంతో వివిధ రకాల క్లెయిమ్స్, రెన్యువల్స్, కొత్త రిజిస్ట్రేషన్ సంబంధించిన లబ్ధిదారులు రోజుల తరబడి కార్యాలయానికి తిరిగినప్పటికీ తమ పనులు కాకపోవడంతో వందల రూపాయలు ఖర్చులు పెట్టుకొని ప్రయాణాలు చేసినప్పటికీ ప్రతి వారంలో శుక్రవారం మాత్రమే ఏ ఎల్ ఓ అందుబాటులో ఉంటారని అధికారులు చెబుతున్నప్పటికీ ఆచరణలో తీర చూస్తే నెల రోజులైనా ఏఎల్ఓ వనపర్తి కార్యాలయానికి వచ్చిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై లబ్ధిదారులు ఏ ఎల్ ఓ కు ఫోన్ లో సంప్రదించగా 'రోజూ ఇదే పనే మాకు' అని అసహన%శీ% వ్యక్తం చేస్తూ లబ్ధిదారులపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెండింగ్‌లో క్లైమ్‌లు

ఇన్చార్జి అధికారి కారణంగా జిల్లా ఎఎల్ఓ కార్యాల యంలో వందలకొద్దీ దరఖాస్తులు పెండింగ్లో పడ్డాయి. కార్మికుల కుటుంబాల్లో జరుపుకొనే మ్యారేజ్ గిఫ్ట్ దరఖాస్తులతోపాటు మెటర్నిటీ దరఖాస్తులు కొన్ని వందల కొద్ది పెండింగ్లో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే పని ప్రదేశాలలో ఆకస్మాత్తుగా సంభవించే ప్రమాదాలకు సంబంధించిన దరఖాస్తులు, సహజ మరణం, యాక్సిడెంట్ పాల సీలకు సంబంధించిన క్లైమ్ దారులంతా నెలల తరబడి కార్యాలయానికి తిరుగుతున్నారు. ఎంతో కాలంగా తిరుగుతున్నవారు ఏఎల్ఓను సంప్రదించగా ఇప్పుడు అప్పుడు అయిపోతుంది లే అంటూ సమాధానమిస్తూ దాటేస్తున్నట్లు సమాచారం.

కచ్చితంగా చేయాలని అడిగితే " నేను ఇక్కడ ఇన్చార్జిని మాత్రమే మీరే రెగ్యులర్ అధికారిని నియమించుకోండి" అంటూ దబాయిస్తున్నట్లు పలువురు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రెగ్యులర్ ఏఎల్‌వోను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

రెగ్యూలర్ అధికారిని నియమించాలి



వివిధ సమస్యలతో జిల్లాలోని ఫిర్యాదుదారులు నిత్యం లేబర్ కార్యాలయానికి వచ్చిపోతున్నారు. పేద మధ్యతరగతి కుటుంబాల లబ్ధిదారులు మాత్రమే ఈ కార్యా లయానికి వస్తుంటారు. అష్ట కష్టాలు పడి ఇక్కడికి వచ్చాక అధికారులు లేకపోతే వారి పరిస్థితి ఎవరికి చెప్పు కోవాలి. జిల్లాకు ఇన్చార్జి అధికారి ఉన్నా లేనట్లే ఉంది. కావున ఇక్కడ రెగ్యులర్ అధికారిని నియమించి ప్రజల సమస్యలను పరిష్కరించాలి.

- అజయ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

- ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలీల



సాయిలీలను సన్మానిస్తున్న ఐద్వా సభ్యులు

నవతెలంగాణ- ఆత్మకూరు

మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో పోటీ పడుతూ రాణిస్తున్నారని ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలీల అన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయిలీల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా వారి పట్ల చిన్నచూపు, అణచివేత ధోరణి, అత్యాచారాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులను అరికట్టాల్సిన ప్రభుత్వాలు మనువాద ధోరణితో మహిళల హక్కులను హరిస్తున్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా మహిళలంతా ఏకతాటి పైకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు.

టౌన్ కమిటీ ఎంపిక

అనంతరం ఐద్వా టౌన్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా జరీనా, కార్యదర్శిగా మహేశ్వరి, సభ్యులుగా కాశింబీ, సమీరా, సల్మా లక్ష్మి, అంజమ్మ, శాంతమ్మ ప్రమీల, రాఘవేంద్రమ్మ, పార్వతమ్మ, మండ్ల సుజాత, నూర్జహాన్, అలీజాను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు, భారతీయుడు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ -పెబ్బేరు

జిల్లా మత్స్య పరిశ్రమ సహకార సంఘం డైరెక్టర్, బీఆర్ఎస్ గోపాల్పేట మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు మాతృమూర్తి బొల్లెద్దుల బాలమ్మ శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా మత్య పారిశ్రామిక సంఘం చీఫ్ ప్రమోటర్ పుట్ట బాలరాజ్ , ఉందేకోటి నాగేంద్రం, సంద రంగస్వామి, ఉద్యోగ సంఘం జిల్లా నాయకుడు సుక్క శేఖర్, రాయినపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు మేకల వెంకటస్వామి, కోట్ల వెంకటేష్, మాజీ ఎంపీపీ తిరుపతయ్య, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ- వనపర్తి రూరల్

గోపాల్పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన నర్సింహులుకు మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కును ఆదివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లా చిన్నారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట కాంగ్రెస్ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాల్లో పాల్గొన్న చిన్నారెడ్డి

వనపర్తి మండల పరిధిలోని తిరుమలాపురం గ్రా మానికి చెందిన జిల్లెల హనుమంత రెడ్డి కుమారుడు జిల్లెల నరేష్ కుమార్ రెడ్డి వనపర్తి పట్టణంలోని భగీరథ కాలనీలో నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షు లు జిల్లెల చిన్నారెడ్డి హాజరయ్యారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి బంధుమిత్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆరో వార్డులో కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షులు నందిమల్ల యాదన్న మేనల్లుడు వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లాల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిమల్ల యాదన్న, గోపాల్పేట్ మండల నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మదనాపురం మాజీ సర్పంచ్‌కు పితృవియోగం

నవతెలంగాణ -మదనాపురం



మదనాపురం మాజీ సర్పంచ్ రామ్ నారాయణ శెట్టికి పితృ వియోగం కలిగింది. శనివారం రామ్ నారాయణ తండ్రి చంద్ర మౌళి శెట్టి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆదివారం చంద్రమౌళి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మదనాపురం మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లు యాదగిరి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,గ్రామాల అధ్యక్షులు, నాయకులు ఉన్నారు.

మదనాపురంలో కనీస సౌకర్యాలు కల్పించండి

- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ యుగంధర్ గౌడ్



నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండల ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మదనాపురం మండల కేంద్రంలో మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజలతో కలిసి సంత మార్కెట్ జరిగే స్థలాన్నిరైల్వే స్టేషన్, ఊకచెట్టు వాగు,మార్కెట్ యార్డు తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనే ఏకైక లక్ష్యంతో మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టామన్నారు. మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు వేరే ప్రాంతానికి వెళ్లి చదువుకోవటానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఊకచెట్టు వాగుపై బ్రిడ్జి నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, లేని పక్షంలో వచ్చే వర్షాకాలం ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉందన్నారు. ఇక్కడి రైల్వే స్టేషన్లో చాలవరకు ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగడం లేదని ఈవిషయంపై స్థానిక ఎంపీ దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం, రైల్వే బోర్డు అధికా రులతో మాట్లాడి అన్ని రైళ్లు ఆగేలా కృషి చేయా లన్నారు. మండల కేంద్రంలో ప్రత్యేకం గా సంతకు స్థలం కేటాయించకపోవడంతో రోడ్డు మీదనే అమ్మకాలు సాగిస్తున్నారని, దీంతో వాహనాల రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతు న్నాయన్నారు. బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఎండకు,వర్షానికి రోడు మీద నిలబడి బస్సుల కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఉందన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలన్నారు.రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం వాటికి స్వంత భవనాలు నిర్మిం చకుండా విస్మరించిందని, ప్రజా ప్రభుత్వంలోనైనా వీలైనంత త్వరగా వాటికి స్వంత భవనాలు నిర్మించాలని కోరారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని,మార్కెట్ యార్డు స్థలం చాలా వరకు కబ్జాకు గురైందని, సరిహద్దుకు వెంటనే కంచె ఏర్పాటు చేసి కబ్జా కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఏనుకుంట రిజర్వాయర్ కింద చివరి ఆయకట్టు రైతులకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, కాలువ మరమ్మతులు చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి.గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కొన్నూరు గూడూషా, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ స్వప్న యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ రజక, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు నాగరాజు యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని తూంపల్లి గ్రామంలో అనుమానాస్పద స్థితిలో ఓవ్యక్తి మృతి చెందాడు. ఎస్సై నరేందర్ వివరాల మేరకు మండలం లోని గుంటిపల్లికి చెందిన గొల్ల పెద్ద చంద్రాయుడు (48)కి తూంపల్లికి చెం దిన పద్మతో 20 సంవత్సరాల క్రితం పెళ్లైంది. కాగా పద్మ మూడు నెలల క్రితం భర్తతో గొడవ పెట్టుకొన్ని తల్లిగారి ఊరైన తూంపల్లికి వచ్చింది. చంద్రాయుడు 15 రోజుల క్రితం గుంటిపల్లిలోని సొంత ఇంటిని అమ్మి అత్తగారి ఊరైన తూంపల్లికి వచ్చినట్లు తెలిపారు. కాగా శుక్రవారం చంద్రాయుడు తూంపల్లి శివారులో పశువులను మేపుతూ మృతి చెందినట్లు సోదరుడు చెన్నయ్యకు ఫోన్ రాగా శనివారం మృతుడి అక్క గొల్ల మన్నెమ్మ చంద్రాయుడి మృత దేహాన్ని గుంటిపల్లికి తరలించి ఆయన మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి అక్క గొల్ల మనెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వృద్ధురాలికి గాయాలు

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆర్టీసీ బస్సు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కిందపడి ఓ వృద్ధురాలికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని గాంధీచౌక్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం చిన్న చింత కుంట మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన కురువ తిమ్మమ్మ (65) ఆత్మకూరు నుండి గ్రామానికి వెళ్లేందుకు గాంధీచౌక్ సమీపంలో బస్సు ఎక్కుతుండగా కిందపడి గాయాలైనట్లు తెలిపారు. గాయపడ్డ ఆమెను 108 లో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ- మదనాపురం

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి వల చుట్టుకుని మృతి చెందిన సంఘటన మదనాపురం మండలంలోని రామనుపాడు డ్యాంలో చోటుచేసుకుంది. ఎస్సై శేఖర్‌రెడ్డి వివరాల మేరకు రామన్‌పాడు గ్రామానికి చెందిన వాకిట గిరన్న (55)ఆదివారం ఉదయం రామనుపాడు డ్యామ్‌లో చేపల వేటకు వెళ్లాడు. అక్కడ చేపలు పడుతుండగా ప్రమాదవ శాత్తు అతని కాళ్ళకు వల చుట్టుకోవడంతో నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య వాకిట కురువతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

గిరన్న మృతి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పోస్టుమార్టం త్వరగా చేసి కుటుంబ సభ్యులకు మృదేహాన్ని ఇవ్వాలని ఆదేశించారు. స్పందించిన డీఎంహెచ్ఓ శ్రీనివాసులు, తాసిల్దార్ అబ్రహం లింకన్, ఎస్సై శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని పోస్టుమార్టం అనంతరం వాకిట గిరన్న మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ,నాయకులు మహదేవన్ గౌడ్, రామన్పాడు శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ సూచనతో బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రానికి 100 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం 45.50 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల స్థానిక ఎమ్మె ల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశా రు. అడిగిన వెంటనే 100 పడకల ఆస్పత్రి మంజూరు చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఎమ్మెల్యే శనివారం రాత్రి ఆయన చాంబర్‌లో కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. నియోజవర్గంలో ప్రభుత్వాస్పత్రుల బలోపేతా నికి సహకరించాలని మంత్రిని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని చెప్పారు. విద్య వైద్యం ఇరిగేషన్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. వంద పడకల ఆస్పత్రిని కార్పొరేట్ స్థాయిలో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసు కుందన్నారు. 100పడకల ఆస్పత్రితో పాటు ప్రస్తుతం ఉన్న 50 పడకల ఆస్పత్రి లో సైతం చిన్నపిల్లలకు, గర్భిణీలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆ ఆస్ప త్రిని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. కల్వకుర్తి పట్టణంతోపాటు నియోజ కవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ప్రభుత్వ ఆస్పత్రిలో పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేం దుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేస్తున్న సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

'నిర్లక్ష్యం వీడి ఆటో కార్మికులను ఆదుకోవాలి'



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో రవాణా కార్మికులకు జీవన భృతి చెల్లించా లని, వారి సంక్షేమ కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సీపీఐ(ఎం) కార్యదర్శి అంతటి కాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తాడూరు మండలం ఐతోలు గ్రామంలో బస్టాండ్ దగ్గర ఆటో కార్మికుల సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల మంది రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ వీరి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చట్టాలు తీసుకురాకపోగా వారి భవిష్యత్తును నిర్వీర్యం చేయడానికి అటు కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ వాహనాల చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫ్రీ బస్సు అమలు చేయడం వల్ల ఆటో రవాణారంగంపై జీవిస్తున్న లక్షల మంది ఆటో కార్మికులు జీనోపాధి కోల్పోయి కనీసం ఆటో కిస్తులు కట్టలేక ఫైనాన్స్ చెల్లించలేక ఫైనాన్స్ వ్యాపారులతో దోపిడీకి భయపడి ఆటోలు అమ్ముకొని రోడ్డున పడుతున్నారన్నారు. ఫ్రీ బస్సు ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆటో కార్మికులు ఉద్యమిస్తే ఆటో కార్మికులకు జీవన భృతి రూ.12వేలు చెల్లిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. మరొక వైపు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాత్రం ఆటో కార్మికులకు అన్యాయం చేయమని మీడియా సాక్షిగా అసెంబ్లీ సాక్షిగా ప్రకటనలు చేస్తున్నారు. కానీ ఇప్పటివరకు వారి సంక్షేమ కోసం వారికి జీవనభృతి చెల్లించకపోగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదన్నారు ప్రభుత్వం ప్రకటనలు చేయడం మాని ఆటో రంగ కార్మికులకు జీవన భృతి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఆటో రవాణా రంగ కార్మికులకు జీవన భృతి రూ.12వేలు చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేసే విధంగా తీర్మానం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శేఖర్, గోపాల్, ఎల్లయ్య, అజయ్, పరమేష్ ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఎం శాఖ కార్యదర్శి అజ్జపాగ సురేష్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి అజ్జపాగ సురేష్ అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని బొందలపల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. అనేకమంది నిరుపేదలు ఇండ్లు లేక గుడిసెలలో దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారని అలాగే ఉమ్మడి కుటుంబాలు చిన్న చిన్న ఇళ్ళలో జీవనం కొనసాగించడం చాలా కష్టంగా ఉన్నదన్నారు.అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొన్ని కాలనీలలో మాత్రమే వేశారని డ్రైనేజీ లేని కాలనీలలో మురుగునీరు రోడ్లపైకి వస్తుందన్నారు. పట్టణ అభివద్ధి మీద పెట్టిన దష్టి పల్లెలపై పాలకుల యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉన్నదన్నారు. చాలామందికి రేషన్ కార్డు లేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని, అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని వ్యవసాయ కార్మికులకు జాబ్ కార్డుతో సంబంధం లేకుండా ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని, వృద్ధులకు పింఛన్ రూ.4 వేలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సుభాష్, శివరాం, కుర్మయ్య, శివ, కాసిం పాల్గొన్నారు.

'ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలి'



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఉపాధి హామీ పథకం పనులు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి రూ.600 కూలీ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్జపాగ సుభాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీపురం గ్రామంలోని ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఉపాధి పనిచేస్తున్న కూలీలకు రోజుకు 100, 150 రూపాయలు కూడా కూలీ పడటం లేదని రోజు కూలీ రూ.600 ఇవ్వాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి ఉపాధి పని చేస్తున్న ప్రదేశాలలో టెంటు నీళ్ల మెడికల్ కిట్టు సౌకర్యాలు కల్పించాలన్నారు. కొలతలతో సంబంధం లేకుండా పని చేయించాలని అన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, అదేవిధంగా పట్టణాల్లో కూడా ఉపాధి పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని ఆలోచనలో భాగంగానే బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించందని విమర్శించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని రాబోయే రోజుల్లో కూలీల అంత ఏకమై ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు బుడ్డన్నా, బంగారయ్య, మాసయ్య, చిట్టెమ్మ, చిన్నమ్మ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

7

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

సోమవారం మార్చి 10, 2025 www.navatelangana.com

కార్మికులకు కనీస వేతనం పెంచాలి : సీఐటీయూ



నవతెలంగాణ - చారకొండ

కార్మికులకు కనీస వేతనం పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, యువసేన కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు నేటికీ కూడా ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అలాగే ప్రతినెల 5వ తేదీ లోపు వారికి జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచులు మారినప్పుడల్లా కార్మికులకు అక్రమంగా తొలగించడం మానుకోవాలని సూచించారు. కార్మికులకు మూడు, నాలుగు నెలలుగా జీతాలు అందకపోవడంతో కుటుంబాలను పోషించుకోలేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.9500 జీతం సరిపోక వారు అర్ధాకలితో జీవిస్తూ కాలాన్ని గడుపుతున్నారని, వీరికి కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ కార్మికులను పట్టించుకోకుండా ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ నేత బాలస్వామి, గెల్వయ్య, మల్లయ్య, వెంకటేష్, మొగులమ్మ, శేఖర్, రామకోటి, బురాన్, రాములు, కవిత వెంకటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- అభివృద్ధి పనులకు శంకుస్థానలు
- హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నాం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వెన్నచర్ల గ్రామం నుంచి గన్యాగుల గ్రామం వరకు రూ.3 కోట్ల 40 లక్షల బీటీ రోడ్డు, రూ.15 లక్షల సీసీ రోడ్డులకు శంకుస్థాపన చేశారు. నక్కలపల్లి గ్రామంలో రూ.10 లక్షల అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డులకు శంకుస్థాపన చేశారు. అలాగే ముష్టిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌తో కలసి ముష్టిపల్లి గ్రామం నుంచి ఆదిరాల గ్రామం వరకు రూ.3 కోట్ల 20 లక్షల బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసారు. అలాగే పాత యాపట్ల గ్రామంలో రూ.2 కోట్ల 95 లక్షలతో నిర్మించే విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. సాతాపూర్ గ్రామంలో రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట దశల వారీగా నిలబెట్టుకుంటుందని, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని అప్పులు తీరుస్తూ రైతులకు 3 నెలలో ఋణమాఫీ చేశామని, కొన్ని చోట్ల ప్రభుత్వ సొసైటీ అధికారులు కొంతమంది రైతుల పేర్లు పంపించనందున వారికీ రుణమాఫీ కాలేదు. అలాంటి రైతులకు న్యాయం చేసేందుకు అధికారులతో మాట్లాడి సరిచేశామన్నారు. అలాగే రైతు భరోసా ఈనెల 31 వరకు అందరి రైతులకు అందుతుందని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందుతుంది, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందుతుందన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు అయ్యాయని, అలాగే వచ్చే జూన్ నెలలో కూడ 3,500 ఇండ్లు మంజూరి అవుతాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా తానే దగ్గర ఉండి అర్హులను గుర్తించి మంజూరు ఇస్తానని ఆయన మాట ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని బాపనింటి ఎల్లమ్మ గుడి కొత్తగా నిర్మించగా మత్స్యకారుల అవమానం మేరకు ఎల్లమ్మను దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. మంత్రిని సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు. అలాగే జగన్నాధపురం గ్రామంలో కొత్తగా ప్రతిష్ఠించిన అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్థంభం ప్రతిష్ట, రాములవారి కళ్యాణం పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం చంద్రబండ తండాలో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేశారు. ప్రతి లబ్దిదారులు ఏ ఒక్కరికి లంచాలు ఇవ్వకూడదని సూచించారు.





మంత్రికి సర్పంచ్, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు..

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్టులో భాగంగా పెద్దకొత్తపల్లి మండలం చంద్రబండ తండా గ్రామపంచాయతీని ప్రత్యేకంగా ఎంపిక చేసిన ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ మాజీ సర్పంచ్ రామ్ లాల్ నాయక్, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ నల్లమల్ల అడవుల్లో సౌకర్యాలు తక్కువగా ఉండి, చదువుకు దూరంగా ఉన్న మంత్రి సౌకర్యాలు కల్పించి ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడ తొలి విడతలోనె తమ గ్రామాన్ని ఇందిరమ్మ కొత్త ఇండ్లకు ఎంపిక చేసినందుకు ఆయనకు మా గ్రామస్తులు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు, మాజీ ఎంపీపీలు సూర్య ప్రతాప్ గౌడ్, జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, వరదరాజుల వెంకటేశ్వరరావు, మురళీధర్, మాజీ ఎంపీటీసీ యువ నాయకులు దండు నర్సింహా, సింగల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్, వైస్ చైర్మన్ మెరుగు రాజు, మాజీ ఎంపీటీసీలు రవి కుమార్, వెంకటస్వామి, కాజా, శశికళ శివశంకర్, మాజీ సర్పంచులు వి. సత్యం, పగడాల చిన్నయ్య, ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, రంగినేని రమేష్ రావు, డి.రాధబాలస్వామి, విష్ణు వర్ధన్ రెడ్డి, నాగమ్మ కుర్మయ్య, మాజీ ఎంపీటీసీలు డి.రవికుమార్, తలారి ఖాజా, బద్య నాయక్, ఆది ధర్మేందర్, సింగల్ కాంగ్రెస్ నాయకులు భీరం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు మల్లయ్య, మేకల మల్లేష్, వి.శ్రీనివాస్, కాంగ్రెస్ మండలం అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, వివిధ గ్రామల కాంగ్రెస్ అధ్యక్షులు, కవి గాయకుడు గాదరి చంద్రశేఖర్, మధు, బిచ్చన్న గౌడ్, శ్రీనివాస్ యాదవ్, ఇమామ్ గౌడ్, పుట్ట రాములు, మారేడు నారాయణ, కొల్లే ఈశ్వర్, వి.బాలింగచారి, బైరాముడు, జంగం పెద్ద నాగరాజు, డి.లక్ష్మీకాంతం, ఏ.నర్సింహా, ఎం.శంకర్, ఈ.మల్లేష్, తాలూకా నాయకులు గోపాల రావు, మారేడుమాందిన్నె గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్ రావు, మాజీ సర్పంచ్ బాలునాయక్, మాజీ ఎంపీటీసీ తిరుపతమ్మ వెంకటస్వామి, ఉప సర్పంచ్ రవికుమార్, గ్రామ పెద్దలు కేలావత్ తిరుపతి నాయక్, కేతావత్ గోపాల్ నాయక్, పాత్లావత్ సేవల నాయక్, మూడవత్ పీర్య నాయక్ గ్రామ పెద్దలు, యువకులు, మహిళలున్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక..

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల రావు, యువసేన తాలూకా నాయకులు శివ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సమక్షంలో 50 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వీరిని మంత్రి, మాజీ ఎంపీపీ కండువ కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిచారు.





మహబూబ్‌నగర్ డెస్క్ : రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఆదివారం జటప్రోలు గ్రామంలో మంత్రి రామచంద్రమ్మ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు బీపీ చెకప్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ఆరోగ్యం పట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఆలోచనను దృష్టిలో ఉంచుకొని మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముందడుగు వేసి ప్రజలకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వం అనేక పథకాల విషయంలో ప్రజలకు చెరువల్లో ఉందన్నారు. జటప్రోలు గ్రామానికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తున్నామని, దానికి సంబంధించిన పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ స్పెషల్ 'హలీం'

- కల్వకుర్తిలో హలీం సెంటర్ల వద్ద బారులు తీరుతున్న జనం..!





నవతెలంగాణ- కల్వకుర్తి

రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు ప్రారంభం కావడంతో హలీమ్‌కు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ముస్లిం సోదరులతో పాటు హిందువులు సైతం హలీం తినేందుకు షాప్‌ల వద్ద బారులు తీరి నిలబడడం కనిపిస్తుంది. ఇక్కడ ముస్లిం సోదరుల కంటే హిందువులే హలీం ఎక్కువగా తింటారనే అభిప్రాయం ఉంది. కల్వకుర్తి పట్టణంలో హలీమ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. రంజాన్ మాసంలో రుచి చూడాల్సిన స్పెషల్ ఫుడ్స్ చాలా ఉన్నాయి. రంజాన్ అనగానే అందరికీ గుర్తొచ్చే ఫుడ్ ఐటమ్ హలీమ్. పట్టణంలో వీధి వీధినా హలీమ్ సెంటర్లు దర్శనమిస్తాయి. రంజాన్ మాసంలో తప్పక టేస్ట్ చేయాల్సిన ఫుడ్ ఐటమ్ పత్తర్ కా గోష్. నిప్పు మీద వెడల్పాటి రాయిపై మటన్ ముక్కలు ఉంచి ఈ వంటకం తయారు చేస్తారు. వీటితో పాటు నిహారి-కుల్చా, దహీ వడ, షాహి తుక్డా, షీర్ ఖుర్మా తప్పకుండా ట్రై చేయాలి. హలీం.. రంజాన్ మాసంలో చాలా స్పెషల్. ఇతర సమయాల్లో హలీం లభించినా.. ఈ మాసంలో బాగా డిమాండ్ ఉంటుంది. రంజాన్ మాసంలో రోజంతా ఉపవాసం ఉన్న తరువాత హలీం తినడం వల్ల శరీరానికి కావలసిన శక్తి లభిస్తుంది. హలీం చాలా పోషకమైన ఆహారం. ఇందులో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. రంజాన్ మాసంలో హలీంను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి తినడం ఒక సంప్రదాయం. హలీం రుచికరమైన, పోషకమైన వంటకం.. రంజాన్ మాసంలో తినడానికి అనుకూలంగా ఉంటుంది. దీన్ని తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ముస్లిం పెద్దలు చెబుతున్నారు. అలాగే దీని తయారీ విధానం, తినడం వల్ల వచ్చే లాభాల గురించి తెలుసుకుందాం. మొదటగా గోధుమలు, బార్లీ, కాయధాన్యాలను రాత్రం తా నానబెట్టాలి. తరువాత మాంసాన్ని చిన్న ముక్కలుగా కట్ చేసి సుగంధ ద్రవ్యాలతో ఉడికించాలి. నానబెట్టిన గోధుమలు, బార్లీ, కాయధాన్యాలను మెత్తగా చేసి ఉడికించిన మాంసంలో కలపాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి వేసి బాగా ఉడికించి హలీం చిక్కగా తయారైన తరువాత దానిపై వేయించిన ఉల్లిపాయలు, జీడిపప్పు, కొత్తిమీరతో అలంకరించాలి. కస్టమర్లకు ఇచ్చేటప్పుడు నెయ్యి వేసి ఇస్తారు. హలీం హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. హలీంలో కాల్షియం, ఇతర ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి. హలీంలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. హలీంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. తద్వారా అతిగా తినడాన్ని నివారిస్తుంది. హలీంలో ఉండే పీచు పదార్థం, పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

రేపటి నుంచి లక్ష్మీ నరసింహ బ్రంహోత్సవాలు

- ముస్తాబైన ఆలయం
- 430 ఎకరాల భూములున్న ఆలయ క్షేత్రంలో నరసింహుడు



నవతెలంగాణ-ఉప్పునుంతల

కొలిచిన వారికి కొంగుబంగారంగా కోరిన కోరికలు తీర్చే విశిష్ట దైవంగా మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహుని క్షేత్రం పూర్వం నుంచి విరజిల్లుతుంది. మహిమాన్విత స్వామిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు. లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ఈ నెల 16 ఆదివారం వరకు వారం రోజులపాటు వైభవంగా నిర్వహించనున్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో నిర్వహించే ఉత్సవాల్లో ఇది ఒకటి. ఈసారి ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు పాలకమండలి ప్రతినిధులు ఏర్పాట్లను ఘనంగా చేపట్టారు. మొదటిరోజు 11న అధ్యయన ఉత్సవం అంకురార్పణం, 12న దేవత ఆహ్వానం, ధ్వజారోహణం 13న ఉద యం 10:16 గంటలకు కళ్యాణం, 14న రథోత్సవం (తేరు), 15న దోపోత్సవం, సాయంత్రం ట్రాక్టర్ రివర్స్ ట్రాలీ పోటీలు, 16న చక్రతీర్థం(నాగవెల్లి) సాయంత్రం 3గంటలకు అంతర్ రాష్ట్ర వృషభ రాజులచే బండలాగడు పోటీలు నిర్వహించనున్నట్లు ఆల య ఈఓ, చైర్మన్, పలక మండల సభ్యులు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఎంపీ మల్లురవి ముఖ్య అతిథులుగా హాజరవుతు న్నట్లు వారు తెలిపారు.

400 ఎకరాలకు పైగా ఆలయ భూములు..

ఆలయానికి 400 ఎకరాలపైగా భూములు ఉన్నాయి. చాలావరకు అన్యాక్రాంతం కాగా మిగిలిన భూమిని కౌలుకు ఇచ్చి వచ్చే ఆదాయంతో ప్రతి ఏటా ఉత్సవాలు నిర్వహిస్తారు. మామిళ్ళపల్లి, తెలకపల్లి, నడిగడ్డ, ఆలేరు తదితర గ్రామాలలో ఆలయ భూములు ఉన్నాయి. ఇవన్నీ దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నాయి. వీటి విలువ సుమారు రూ.6 కోట్ల అంచనగా భావిస్తున్నారు.

ఇలా రారండి..

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం నుంచి 12 కిలోమీటర్ల దూరంలో లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఉంది. అచ్చంపేట, నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిలో ఉన్న రాకొండకు 5 కిలో మీటర్ల దూరం లో ఉంది. ఆలయానికి రావాలంటే అన్ని మార్గాల్లో రోడ్డు సౌకర్యం ఉంది.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ - ఊరుకొండ

ఊర్కొండ మండలం ముచర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి మాత దేవాలయ నిర్మాణానికి జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని ఆయన రెడ్డి తన వంతు సహాయంగా 10వేల ఆర్థిక సాయం అందజేయడం అభినందనీయమని గ్రామ పెద్దలు, ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల అభ్యున్నతి కోసం ప్రజా నాయకుడు.. ఆపద్బాంధవుడు.. అనిల్ రెడ్డి స్వచ్ఛందంగా సాయం చేయడం హర్షదాయకమని అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందించడంలో అనిల్ రెడ్డి ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు గోవింద్ శ్రీనివాస్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు నాగరాజ్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ జంగయ్య, ఊరుకొండ పేట అభయాంజనేయ స్వామి టెంపుల్ డైరెక్టర్ దార బంగారయ్య, రమేష్, చెన్నయ్య, వెంకటేష్, శ్రీశైలం, నాగార్జున, లవకుశ, తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



నవతెలంగాణ - బల్మూరు

మండల కేంద్రం బల్మూరులో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. కాంగ్రెస్ గ్రామాల అభివృద్ధితోపాటు గ్రామపంచాయతీల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయిస్తూ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు అందులో భాగంగానే మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామ పంచాయతీలను నూతన భవనాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీలను త్వరలో ప్రారంభించుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలు..

- భయాందోళనలో మండల ప్రజలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

వరుస దొంగతనాలు మండల ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. మండల పరిధిలోని శిర్సవాడ గ్రామంలో 15 రోజులు క్రితం దొంగతనం జరిగింది. మళ్లీ శనివారం రాత్రి జరిగింది. ఎస్సై గురుస్వామి వివరాల ప్రకారం శిర్సవాడ గ్రామానికి చెందిన మల్లయ్య ఇంట్లో శనివారం దొంగతనం జరిగిందని మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు 3 తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.25 వేల నగదు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గురుస్వామి తెలిపారు

ఏనుగు తలను తలపిస్తున్న చింత చెట్టు..

- వింతగా చూస్తున్న గ్రామస్తులు



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామానికి చెందిన ఎండి ముస్తాఫ్ హైమత్ ఖాన్ వ్యవసాయ పొలంలో ఉన్న చింత చెట్టుపై ఏనుగు తలను తలపించేలా ఏనుగు తొండం ఉన్నట్లుగా కనిపించడంతో పలువురు గ్రామస్తులు గమనించి ఆ వింత ఆకారాన్ని చూసి పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. కని విని ఎరుగని రీతిలో చింత చెట్టు పైన విఘ్నేశ్వరుడి ఆకారం కనిపిస్తుందని.. ప్రకృతి అందాలను ఆస్వాదించడం ఆనందంగా ఉందన్నారు. ఈ విషయంపై గ్రామంలో పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. చింత చెట్టుపై విఘ్నేశ్వరుడి ఆకారాన్ని తిలకిస్తున్న ప్రజలు కుమ్మరి అంజయ్య, సాకలి అంజయ్య, బత్తుల పర్వతాలు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

మైసమ్మ దేవత జాతరకు పోటెత్తిన భక్తులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి శివారులో వెలిసిన మైసమ్మ దేవత జాతరకు ఈ ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు చుట్టుపక్కల గ్రామాలనుంచే కాక హైదరాబాద్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, గద్వాల, వనపర్తి జిల్లాల నుంచే కాక ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్, ఆత్మకూర్ జిల్లాల నుంచి కూడా భక్తులు వచ్చి మైసమ్మ దేవతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఆదివారం మైసమ్మ దేవత హుండీ ఆదాయం 82 వేల 137 రూపాయలు, టికెట్ల ఆదాయం 35 వేల 865 రూపాయలు వచ్చినట్లు మైసమ్మ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, ఈవో రామేశ్వర శర్మ తెలిపారు.

మహిళలపై జరుగుతున్న.. అఘాయిత్యాలను అరికట్టాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామరెడ్డి



నవతెలంగాణ - మక్తల్

దేశంలో రోజురోజుకు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని, మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, మహిళలకు అసెంబ్లీ, పార్లమెంట్లో వెంటనే రిజర్వేషన్లు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో మక్తల్‌లో జరిగిన శ్రామిక మహిళా దినోత్సవ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. దేశాన్ని భారత"మాత"గా భూమిని భూ"మాత"గా దేవతలను దుర్గా"మాత"గా స్త్రీలను పొగడ్తలతో ముంచెత్తడమే తప్పా వారి హక్కులకు పాలకులు కృషి చేయడం లేదన్నారు. మణిపూర్‌లో బాలికల్ని నగ్నంగా ఊరేగించిన ఘటన ఉన్నావో బాలికని అత్యాచారం, హత్య ఘటన దేశంలో మహిళల దీనస్థితికి అద్దం పడుతుందన్నారు. కేంద్రంలో పాలిస్తున్న ప్రభుత్వం సాంప్రదాయాల పేరుతో మతం పేరుతో మహిళల్ని అణిచి వేసే ప్రభుత్వం అన్నారు. గతంలో న్యూయార్క్ నగరంలో జరిగిన పోరాట స్ఫూర్తితో వచ్చిన మార్చి 8 దినాన్ని పోరాట దినంగా మనం పరిగణించి మహిళలంతా ఐక్యంగా తమ హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహిళలందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల్ని సాధించుకోవాలని, కనీస వేతనాన్ని సాధించుకోవాలని అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ అమీనా బేగం, సుజాత, ఎస్ పార్వతమ్మ, వెంకటలక్ష్మి, వెంకటమ్మ, గోవిందమ్మ, యశోద, ఇందిరమ్మ, ఆర్పీ యూనియన్ నాయకురాలు ఎస్ జ్యోతి గౌడ్ అంగన్వాడీ ఎస్ మంజుల, నాయకులు పాల్గొన్నారు.

రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న).. ఆశయా సాధన కోసం పోరాడుదాం

• సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్



నవతెలంగాణ - నారాయణపేట

రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) ఆశయా సాధన కోసం పోరాడుదాం అని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ అన్నారు.రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో ఆదివారం రవన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బీ.నరసింహ, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి బీ. నరసింహ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, జిల్లా నాయకులు కాలేశ్వర్ మాట్లాడుతూ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) దోపిడీ, పీడన లేని సమ సమాజం నిర్మించాలని, పీడిత ప్రజల ఆదివాసీల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని మనిషిని వేరొక మనిషి దోపిడీ చేసే షావుకారి, దొరల, భూస్వాముల, పెట్టుబడి దారి విధానం నశించాలని, సగటు మనిషికి కూడు, గూడు, గుడ్డ, విద్య వైద్యం సమానంగా అందాలని, అసమానతల సమాజం మారి సమసమాజాన్ని నిర్మించాలని శక్తి యుక్తుల్ని తన జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసి 48 సంవత్సరాలు అజ్ఞాత జీవితాన్ని గడిపిన ప్రజా పోరాట యోధుడు రవన్న అని అన్నారు. ఉద్యమ సందర్భంగా వచ్చిన మితవాద అతి వాదులకు వ్యతిరేకంగా ప్రజా పంథాకు పోరు నడిపిన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంతా, ఆతర్వాత న్యూ డెమోక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని, కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నాడని, ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి, ఏజెన్సీ ఉద్యమానికి దశబ్దల కాలం పునాదులు వేస్తూ తీవ్రంగా కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్) పార్టీ డివిజన్ నాయకులు ప్రశాంత్, వెంకట్రాములు, టౌన్ కార్యదర్శి, కెంచే నారాయణ, టౌన్ నాయకులు సాధిక్, సలీం, నజీర్, లాలు, పీడీఎస్‌యూ నాయకులు మైపాల్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో.. జ్ఞాన సమాజాన్ని నిర్మిద్దాం

• జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శివ శంకర్



నవతెలంగాణ-తెలకపల్లి

మహనీయుల చరిత్రలు, వారి త్యాగాల ఆలోచన విధానాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత సమాజాన్ని చైతన్య పరుస్తూ జ్ఞాన సమాజాన్ని నిర్మించుకుందామని నాగర్‌కర్నూల్ జిల్లా స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ , జాయింట్ కార్యదర్శి మిద్దె ధర్మరాజులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు నిర్వహించే భీమ్ దీక్ష గోడపత్రికలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నేలకొండపల్లి జరగబోయే భీమ్ దీక్ష ప్రారంభ సభకి జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డంపల్లి మాజీ సర్పంచ్ మిద్దె లక్ష్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్, సంపత్ కుమార్, వంగూరు మండల అధ్యక్షులు దార్ల కాశన్న, కొమ్ము రమేష్, బాలస్వామి, ఎర్రోళ్ల మశయ్య, చాకలి బాలస్వామి,కొమ్ము ఉషన్న, మిద్దె వెంకటయ్య, పీ.సుధాకర్, ఎల్లయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-తిమ్మాజీపేట

మండలంలోని గోరిట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంబడే ఎస్సీ సబ్ ప్లాన్ కింద 13 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంజనేయులు రామచంద్రయ్య సల్ రెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.



యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రాణాపాయ స్థితిలో ఉన్న సాటి మహిళకు రక్తదానం చేశామని నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ జిల్లా ప్రెసిడెంట్ ప్రవీణ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలానికి చెందిన ఆశమ్మ రక్తహీనతతో జిల్లా ప్రయివేట్ కన్న హాస్పిటల్ లో అడ్మిట్ కాగా, ఆశమ్మ కు ఓ పాజిటివ్ రక్తం కావాలని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలుపగా కుటుంబ సభ్యులు వెంటనే (0) పాజిటివ్ రక్తం కోసం ఎక్కడికి వెళ్లాలని ఆలోచనలో ఉండగా దిక్కుతోచని స్థితిలో కుటుంబ సభ్యులు ఉండగా స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్‌ని ఆశ్రయించారు. వెంటనే యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ఫౌండేషన్ సభ్యులు స్పందించి జిల్లా కేంద్రానికి చెందిన అశోక్‌తో ఓ పాజిటివ్ రక్తదానం ఇప్పించారు. మహిళా ప్రాణులకు అండగా నిలిచారు.కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ మెంబెర్స్ కి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, డైరెక్టర్ గణేష్, ల్యాబ్ టెక్నిసియన్స్ శేఖర్, ప్రశాంత్, డోనర్ అశోక్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కరువు..!

• పని ప్రదేశంలో తాగునీరు, టెంట్ సౌకర్యాలుకరువు
• కానరాని పరికారాలు , మెడికల్ కిట్లు
• పట్టించుకోని పాలకులు,అధికారులు
• ఇబ్బందుల్లో ఉపాధి కూలీలు
• సౌకర్యాలు కల్పించాలని కూలీల వేడుకోలు



నవ తెలంగాణ - ఊట్కూర్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పని ప్రదేశంలో కూలీలకు సరైన వసతులు కల్పించ పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. వేసవికాలం కావడంతో రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతుండడంతో వడదెబ్బకు గురయ్యే అవకాశాలు లేకపోలేదు . వేసవిలో మార్చ్ నుంచి జూన్ వరకు వసతులు కల్పించి వడదెబ్బ తగలకుండా గుడారాలు వేసి రక్షణ కల్పించాలని కూలీలు, మండల ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని ఉద్దేశంతో ప్రతి కూలీకి సంవత్సరంలో 100 రోజులు పని కల్పించాలని ఆలోచనతో 2005 సెప్టెంబర్ 7న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రారంభించారు. ప్రారంభంలో కూలీలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించేవారు.. దాదాపు పది సంవత్సరాల నుంచి సౌక ర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందనే విమర్శలు లేకపోలేదు. మండల వ్యాప్తంగా ఉపాధి పనులు కొనసా గుతున్నాయి. పనులను క్షేత్ర సహాయకులు దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉపాధి పనులకు కొద్ది పాటి వ్యవసాయం ఉన్న చిన్న, కారు రైతులు దినసరి కూలీలు, నిరుద్యోగులు అవసరాల కోసం ఉపయో గపడ తాయని ఆశతో ఉపాధి హామీ పను లకు వెళ్తున్నారు. ఉపాధి పనులకు అధిక సంఖ్యలో కూలీలు హాజరయ్యే విధంగా ప్రణాళిక ప్రకారం.. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. పనులు కల్పించాలని అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మేట్లను సూచిస్తున్నారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు విశ్రాంతి, భోజనం చేయడానికి గతంలో టెంట్లు పంపిణీ చేసేది. దాదాపు పది సంవత్సరాల నుంచి నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఈ ఏడాదైనా సమ కూరుస్తే సౌకర్యంగా ఉంటుందని ఉపాధి కూలీలు కోరుతున్నారు. మెడికల్ కిట్లు పూర్తిస్థాయిలో సరఫరా కనుమరుగైపోయిందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీలకు పని ప్రదేశంలో చిన్న, చిన్న గాయాలయితే ప్రథమ చికిత్స చేయడానికి వీటిని ఉపయో గించే వారు. ఈ కిట్‌లో అయోడిన్ సీసా , బ్యాండేజ్ , దూది , ఓఆర్ఎస్ ప్యాకెట్లు కొన్ని రకాల మాత్రలు ఉండే వని పేర్కొం టున్నారు. పని ప్రదే శంలో తాగు నీటి సౌక ర్యంకు సైతం నోచుకోవడంలేదు. దీంతో కూలీలు ఉద యం వారి వెంట తెచ్చు కున్న నీటి బాటిల్స్ ఖాళీగా అవడంతో నీటి కోసం వెతుకులాడే పరిస్థితి నెలకొంది. గతంలో ఉపాధి హామీ పనుల్లో ముఖ్యంగా పనికి ఉపయోగపడే గడ్డపారాలు, పారాలు కూలీలకు సామగ్రి పంపిణీ చేసే వారని, ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా గతంలో కూలీలకు పని ప్రదేశంలో కల్పించే అన్ని సౌకర్యాలు ప్రస్తుతం ఏర్పాటు చేయాలని. కూలీలకు రోజు కు కనీసం రూ.400లు కూలీ చెల్లించేధంగా చూడాలని , చేసిన పనులకు 15 రోజుల్లో కూలి డబ్బులు అందించాలని కూలీలు, మండల ప్రజలు కోరుతున్నారు. గతంలో మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గత వేసవికాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో టెంట్లు సరఫరా కాకపోవడంతో సీనియర్ మేట్ నరసింహ కృషి మేరకు కూలీలు భోజనం చేయడానికి నీళ్ల తాగడానికి , సేద తీర్చడానికి చెట్ల కొమ్మలతో ఆకులతో టెంట్ (పందిరిగా)మాదిరిగా ఏర్పాటు చేయడం.సొంత డబ్బులతో అంబలి తయారు చేయించడం ,మెడికల్ కిట్ తీసుకురావటంతో కూలీలకు కొంత మేరకు ఉపయోగకరంగా ఉండేది. ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం పట్ల గతంలో కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గతంలో మాదిరిగానే టెంటు సౌకర్యం ఏర్పాటు చేయించటం సొంత డబ్బులతో అంబలి తయారీ,మెడికల్ కిట్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సమాన పనికి.. సమాన వేతనం అమలుచేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ - నారాయణపేట

మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాల మణి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు వద్ద ఆదివారం అంతర్జాతీయ మహిళా మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్మనీ విప్లవ కారిణి సోషలిస్టు నాయకురాలు క్లారా జెట్ కిన్ ప్రతిపాదన ప్రకారం డెన్మార్క్ సదస్సులో 1910లో మార్చి 8 న మహిళా దినోత్సవం జరపాలని నిర్ణయం జరిగిందని తెలిపారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజనం, మెప్మా ఆర్పీ, ఐకేపీ, వీవోఏ, ఎన్ఆర్ఈజీఎస్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిలో పనిచేస్తున్న మహిళలను ప్రభుత్వాలే శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా సాధికారత, సమానత్వం గురించి గొప్పగా చెప్పుకు ంటున్న ప్రభుత్వాలు ముందు శ్రామిక మహిళలకు కనీస వేతనం 45వ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల మేరకు రూ. 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాటివిటీని అమలు చేయాలని, పారి తోషికం పేరుతో ఆశలను శ్రమ దోపిడీ నుంచి విముక్తి చేసి కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే రూ. 3,000 గౌరవ వేతనం చాలా అన్యాయం అని, వారికి కనీస వేతనం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ప్రకారం రూ.10 వేలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులందరికీ ప్రసూతి సెలవులు అమలు చేయాలని, మహిళలపై హింస దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలో ఆషా వర్కర్ పై అఘా యిత్యానికి పాల్పడిన నిందితుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్మికులను కట్టు బానిసత్వం నెట్టే నాలుగు కార్మిక కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నేత కళావతి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకురాలు యాదమ్మ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకురాళ్లు రాధిక, మమత, పార్వతి, మున్వర్, నాంచారమ్మ, చంద్రకళ, భాగ్యమ్మ, అశ్విని, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ భర్త



నవతెలంగాణ- ఉప్పునుంతల

కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలీ నచ్చక ఉప్పునుంతల మండలంలోని మామిళ్ల పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మాధవరం లక్ష్మమ్మ రాజల్ రావుతో పాటు గ్రామానికి చెందిన ప్రభాకర్‌రావు కాంగ్రెస్ పార్టీని వీడి ఆదివారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో పార్టీలో చేరినట్లు మండల అధ్యక్షుడు కొత్త రవీందర్రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీని కాపాడుకుంటూ అన్ని విధాలుగా సహాయ సహకారాలు చేసుకుంటూ వస్తే ప్రభుత్వం ఏర్పడ్డాక మధ్యలో వచ్చిన వారికి నామినేటెడ్ పదవులు కట్టబెడుతూ పార్టీని నమ్ముకున్న వారికి తీరని అన్యాయం చేస్తున్నారని వాపోయారు. మామిళ్ళపల్లి దేవాలయ గుడిచైర్మన్ గా తాత్కాలికంగా పనిచేశా అప్పుడు పార్టీని పట్టించుకోని వారికి ఇప్పుడు చైర్మన్ పదవి కట్టబెట్టి గతంలో తాత్కాలిక పదవిలో ఉండి పార్టీ సహకారానికి,గుడి అవసరాలకు లక్ష రూపాయలు ఖర్చు చేసినా వారిని గుర్తించకుండా ఎక్కడెక్కడో వేరే గ్రామాలకు పాలకమండలి డైరెక్టర్లను ఏర్పాటు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఆలయ ఆస్తులున్న గ్రామాలకు పదవులు అప్పగించకుండా పార్టీ అవలంబిస్తున్న ఒంటేద్దు పోకడ నచ్చక కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వారితో పాటు మాజీ సర్పంచి దామోదర్, లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ రామస్వామి గౌడ్, పార్టీ నాయకులు మురళీధర్ రావు తదితరులు ఉన్నారు.

మండలంలో మాజీ ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

• బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలో ఆపదలో ఉన్న పలువురిని మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి వారి వారి గ్రామాలకు వెళ్లి దగ్గరుండి పరామర్శించారు. ఆదివారం ఊరుకొండ మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి సుడిగాలి పర్యటన చేసి.. ఆపదలో ఉన్న వారిని పరామర్శించి బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుడిగాలి పర్యటనలో భాగంగా.. ఊర్కొండ మండలం గుడిగానిపల్లి గ్రామానికి చెందిన రిపోర్టర్ ప్రభాకర్ తండ్రి టీచర్ జంగయ్య రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే స్వయంగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యలను పరామర్శించారు. ఊర్కొండ మండలం జకినాలపల్లి గ్రామానికి చెందిన తలసాని సాయి రెడ్డి గత వారం రోజుల క్రితం పాము కాటుకు గురై మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుంటుంబ సభ్యలను పరామర్శించారు. అనంతరం ఊర్కొండ మండలం బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎండీ.అక్బర్ నూతనంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. జకినాలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దశరథ్ గౌడ్ కుమారుడు ప్రమాదవశాత్తు కరెంట్ పోల్ పై నుండి కింద పడి కల్వకుర్తి డీఎంకె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆస్పత్రికి వెళ్లి పరమర్శించారు. ఊర్కొండ మండలం మాదారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మేకల మల్లేష్ కల్వకుర్తి అమ్మ ఆస్పత్రిలో పరమర్శించారు. ఊర్కొండ మండలం రామ్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గోవిందు శ్రీకాంత్ కల్వకుర్తి అమ్మ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే ఆస్పత్రికి వెళ్లి వైద్యులను అడిగి వారి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఊర్కొండ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వీరారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు , వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనలో .. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని అప్పాజిపల్లి గ్రామంలో వాల్మీకి ఇలా ఆరాధ్య దేవమైన సీతారామచంద్రస్వామి సమేత వాల్మీకి మహర్షి ఆలయం ముందు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలు గత రెండు రోజులుగా వాల్మీకులు నిర్వహిస్తున్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి మాజీ జెడ్పిటి సుధాకర్ రెడ్డి నాయకులు వేణుగోపాల్ గౌడ్ స్వామి హుసేని వెంకటేష్ రమేష్ మాజీ సర్పంచ్ తిరుపతమ్మ వెంకటయ్య, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలను సన్మానించిన శివకుమార్ ఫౌండేషన్ చైర్మన్



నవతెలంగాణ-చారకొండ

చారకొండ మండల కేంద్రంలో మహిళా దినోత్సవ సందర్భంగా శివకుమార్ ఫౌండేషన్ అధినేత తిరుమల లావణ్య ఇరువురు మహిళలను సత్కరించి వాళ్ళ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల లావణ్య మాట్లాడుతూ మండల కేంద్రంలో గొప్ప మహిళలు ఉన్నారని, భవిష్యత్తులో వారిని కూడా సత్కరించి వారి ఆశీస్సులు పొందాలనుకుంటున్నానని పేర్కొన్నారు. మహిళలు ఒక శక్తిగా ఎదగాలని అన్నారు. దీంతో పాటు ప్రజా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ ఫౌండేషన్ మెంబర్స్, సురకారపు అనిల్, బొడ్డుపల్లి కొండల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- వంగూరు

వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల సంజమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముత్యాల లక్ష్మారెడ్డి వారి ఇంటికి చేరుకొని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీవాది సభ్యులు మల్లెపాకుల సైదులు కొండపల్లి విష్ణు కడారి చందు వయ సైదులు బోయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇంటింటికీ కొళాయి నీటిని అందించడమే లక్ష్యం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో నియోజకవర్గ ప్రజలకు మంచినీటి సమస్య తలెత్త కుండగా ముందు చూపును దృష్టిలో పెట్టుకుని ప్రజలకు నీటి సౌలభ్యం కోసం రూ.5 కోట్లతో నీటి శుద్ధి కేంద్రానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల పట్టణానికి సమీపంలోని నది అగ్రహారంలో నీటి శుద్ధి కేంద్రానికి భూమిపూజా చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. గద్వాల పట్టణానికి తాగునీటిని అందించడం ఈ పథకం ముఖ్య ఉద్యేశమని, పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొళాయి ద్వారా నీటిని అందించడం ముఖ్య అద్దేశం అన్నారు. ప్రస్తుతం గద్వాల పట్టణానికి 2 ఎమ్మెల్డీల నీరు అందుబాటులో ఉంది కొత్తగా పెరుగుతున్న పట్టణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 5 ఎమ్మెల్డీల నీటిని అందుబాటులో కి తీసుకొనివచ్చి 40 సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న గద్వాల పట్టణానికి ఎట్టి పరిస్థితిలో నీటి అవసరాలకు ఇబ్బంది లేకుండా నిర్మించి ప్రతి ఇంటికి కొళాయి నీటిని అందించడమే అంతిమ లక్ష్యమని , అభివృద్ధిలో రాజీ పడే సమస్యే లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్లు మురళి, దౌలు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర రోడ్డు దిగ్బంధం

- ఎమ్మార్పీఎస్ నాయకులు



నవతెలంగాణ - గట్టు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఆదివారం గట్టు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న మాదిగ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల నకు నిరసనగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు హైవే రోడ్డును ఎమ్మా ర్పీఎస్ జెండాలతో, డప్పుల దరువులతో దిగ్బంధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న మాదిగ మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ చట్టం అమలు అయ్యాకే గ్రూప్ -1 గ్రూప్ - 11 ఫలితాలు విడుదల చేస్తామని మాదిగలకు హామీ ఇచ్చి, మళ్లీ ఏబీసీడీ వర్గీకరణ చట్టం పూర్తిగా అమలు కాకముందే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటన వచ్చినందుకు నిరసనగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు హైవే రోడ్డును దిగ్బంధం చేశామని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ఉపకులాలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని, ఏబీసీడీ వర్గీకరణ చట్టం పూర్తిగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ ఆదేశాను సారంతో ఎప్పుడు ఏ పిలుపు వచ్చిన ఏ కార్యక్రమం చేపట్ట డానికైనా సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ మాదిగ, తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా సెక్రెటరీ ఎంజీ నరసింహులు, మాచర్ల మాజీ ఎంపీటీసీ తనయుడు ఎ.ఆనంద్, గంజిమాన్ దొడ్డి మాజీ సర్పంచ్ సంతోష్, అరిగిద్ద ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మా చర్ల 11వ వార్డ్ నెంబర్ తోలు బీమయ్య, వెంకటేష్, రత్నం, ఎఫ్కాల్, నరసిం హులు,పెద్ద సామెల్, సాల్మన, కొమ్ముల సుధాకర్, దొడ్డి నర్సప్ప పాల్గొన్నారు.

ఇంజమ్మవ్వ దేవాలయ ప్రారంభోత్సవం

- ఘనంగా ధ్వజస్తంభం, బొడ్రాయి, ప్రతిష్టాపన
- పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి





నవతెలంగాణ - గట్టు

మండలంలోని ఇందు వాసి గ్రామంలోని ఇంజమ్మఅవ్వ గుడి దేవాలయం ప్రారంభోత్సవం,ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యేబండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడి, గుడి తప్పనిసరిగా ఉండాలని,దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పే గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలని, దేవాలయ అభివృద్ధి కోసం ఏ విధంగా పాటు పడుతున్నారో అదేవిధంగా గ్రా మ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యతతో ఆ అమ్మవారి అనుగ్రహం తో గ్రామం అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. రైతులు అభివృద్ధి చెందా లని, పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మన స్ఫూర్తిగా స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అలాగే మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు శ్యామల హనుమంతు నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాసు హనుమంతు నాయుడు దంపతులను గ్రామస్తులు పార్టీ నాయకులు పూలమాల. శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే జెడ్పీ మాజీ చైర్ పర్సన్ గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకట్రాములు, రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు బసవరాజ్ గౌడు వీరేష్ గౌడు, రమేష్ , వెంకటేష్ గౌడు తిమ్మప్ప, రాజు, తిమ్మప్ప మహబూబ్, మహమ్మద్, వెంకటస్వామి గౌడ్, బాలకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, గట్టు మాబాషా, గౌస్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్ తిరుమలేష్ బలిగేరా బజారి,పెద్దొడ్డి రామక్రిష్ణ, అయ్యప్ప, బ్యోలగూడెం ఓంకార్, గట్టు మండల ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో..ఎమ్మెల్యే



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి, ధరూర్ మండలాల్లోని వివిధ గ్రామా ల్లో.. రాయచూరు జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరై నూతన వధూ వరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ధరూర్ మండలంలోని మాల్‌దొడ్డి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో జి.వీరేష్ వెడ్స్ పల్లవి(రేణుక) వివాహ కార్యక్రమానికి జర్నలిస్టు కె జగన్, గాయకుడు బుధవారం ఎస్. తిరుమలేష్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలి పారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు , శ్రీనివాస్ రెడ్డి, హరిప్రసాద్‌గౌడ్, గోపాల్‌యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

మార్చి 8 పోరాటాలకు దిక్సూచి కావాలి

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి





నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అసమాన తలపై జరిగే పోరాటాలకు మార్చి 8 దిక్సూచి కావాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ మహిళల వసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మార్చి 8 ఈ పేరు వినగానే మహిళలు దోపిడీపై చేసిన అనేక పోరాటాలు మనకు స్ఫురణకు వస్తాయి 150 సంవత్సరాల క్రితమే నాటి మహిళలు సాగించిన పోరాటాలుఆ పోరాటాలకు నాయకత్వం వహించిన నాయకురాళ్లు, కమ్యూనిస్టు పార్టీల ప్రోత్సాహంతో అమెరికా యూరప్ జర్మనీ వంటి దేశాల్లో మహిళలు నడిపిన ఉద్య మాలు ఆ ఉద్యమాల్లో అమరులైన వీరవనితలు గుర్తుకు వస్తారన్నారు. 1908 వ సంవత్సరంలో అమెరికా లోని న్యూయార్క్ నగరంలో 15వేల మంది బట్టల మిల్లులో పని చేసే మహిళా కార్మికులు ప్రదర్శన జరిపారు ఆ ప్రదర్శన పై ప్రభుత్వం సాగించిన ధమనకాండ తుపాకీ కాల్పుల్లో 146 మంది మహిళలు వీరమరణం పొందారని, ఆ తర్వాత కాలంలో జరిగినటువంటి ఉద్యమాలు అంతకుముందు జరిగినటువంటి పోరాటాలు స్ఫూర్తిగా 1910 లో డెన్మార్క్ నగరంలోని కోపెన్ హెగెన్‌లో జరిగిన రెండవ ఇంటర్నేషనల్ సోషలిస్ట్ మహిళా కాన్ఫరెన్స్ లో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల హక్కుల పోరాట రోజుగా నిర్వహించాలని సోషలిస్టు నాయకురాలు క్లారా జట్కిన్ అధ్యక్షతన జరిగిన మహాసభ తీర్మానించిందని, నాటి నుంచి అనేక దేశాలు మార్చి 8 మహిళా దినోత్సవం జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. 1975లో ఐక్యరాజ్యసమితి కూడా మార్చి 8 మహిళా హక్కుల పోరాట దినోత్సవం గా నిర్వహించాలని ప్రకటించిందని, నాటి నుంచి మనదేశంలో కూడా మార్చి 8 అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నదని అన్నారు.మార్చి 8, 2024 ని స్త్రీ పురుష సమానత్వం కోసం ఎట్టుబడులు పెట్టాలని ఐక్యరాజ్యసమితి పిలుపు ఇచ్చింది.

మనదేశంలో మహిళల పరిస్థితి..

76 సంవత్సరాల ఆజాది అమృత మహోత్సవాలు నిర్వహించాలని మన ప్రధాని చెబుతున్నారు మనువాదం ఫాసిజం పితృస్వామ్య భావజాల ఉక్కు పాదాల కింద స్త్రీ మాన ప్రాణ అస్తిత్వాలు నలిగిపోతున్నాయి. నలిగిపోతుంది ఎందులో ఘనత సాధించినందుకు ఈ అమృత మహోత్సవాలు జరపాలని, స్వాతంత్ర్య భారతదేశంలోనే మహిళలకు సమానత్వం వస్తుందని, స్త్రీలపై అణచివేత అత్యా చారాలు ఉండవని భావించి నాడు స్త్రీ పురుష భేదాలు లేకుండా స్వతంత్ర పోరాటంలో మహిళలు పాల్గొన్నారు. తమ సర్వస్వాన్ని త్యాగం చేసి పోరాడారు స్వాతంత్ర్యం సాధించుకున్నాం..మన రాజ్యాంగం కల్పించిన అవకాశాలతో మహిళలు పోరాడి అనేక హక్కులు చట్టాలు సాధించుకున్నారన్నారు. 1961 వరకట్న నిషేధ చట్టం, బాల్యవివాహాల నిషేధ చట్టం, సతీసాగమన నిషేధం, గృహహింస నిరోధక చట్టం 2005, లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013, ఆస్తి హక్కు 2005, పీ ఎన్ డీ టీ యాక్ట్ 1994 (కడుపులో ఉన్న బిడ్డ ఆడ మగ అని చెప్పడం నేరం), స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లు సాధించుకున్నాము, మహిళా ఉద్యమాల ద్వారా వచ్చిన అవకాశాలు కలిగిన చైతన్యం ద్వారా అనేక రంగాలలో స్త్రీ తన ప్రతిభను చాటుకుంటున్నదని, క్రీడల్లో పథకాలు సాధించి ప్రపంచానికి భారతదేశ కీర్తిని చాటారని పేర్కొన్నారు. శారీరక వైకల్యాలను అధిగమించి వచ్చిన ప్రతి చిన్న అవకాశాన్ని అందుకుని స్త్రీలు పురుషులకు ఏమాత్రం తక్కువ కాదు అని నిరూపించుకుంటున్నారన్నారు. కొన్ని రంగాలలో పురుషుల కంటే పై చేయి సాధిస్తున్నారన్నారు అణచివేత వేధింపులు వివక్షను దాటుకుని మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నప్పటికీ సమాజంలో తన గుర్తింపు నేటికీ స్త్రీ రెండవ తరగతి పౌరురాలు గానే ఉన్నారన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు మహిళా సాధికారత గురించి మాట్లాడడమే తప్ప చేసింది ఏమీ లేదని, గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం స్త్రీలను మరింత వెనుకకు నెట్టే చర్యలు చేపడుతూ స్త్రీలు సాధించుకున్న చట్టాలకు సవరణలు చేస్తూ వాటిని బలహీన పరుస్తున్నది వంటింటికి పూజాగదికి పరిమితం చేసే భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నదన్నారు. స్త్రీలు ఏ దుస్తులు ధరించాలి.. ఏ సమయంలో బయట తిరగాలి అనేది వారే చెబుతున్నారన్నా రు. సెల్‌ఫోన్ లు వాడవద్దం టున్నారని, మార్చి 8 మహిళా దినోత్సవం రోజునే బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మహిళలను ఒక చేత్తో అణిచిపెట్టి ఉంచాలని మాట్లాడారు. బడికి వెళ్ళొద్దని వెళ్లిన కుట్లు అల్లికలు వంటలు నేర్చుకోవాలి తప్ప చదువు నేర్చుకోరాదని విధానాలు తెస్తున్నారు ఆడవాళ్లకు హక్కులు ఇస్తే దుర్వినియోగం చేస్తారని అందుకే ఆడవాళ్ల హక్కుల అడగొద్దు అంటున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని డాక్టర్లు చెబుతుంటే ఆడవాళ్ల మాంసాహారం తినవద్దని బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాలకులు చెబుతున్నారన్నారు. మహిళా ఉద్యమాలు సాధించుకున్న చట్టాలకు సవరణలు చేస్తూ ఆ చట్టాల కోరలు పీకి వాటిని బలహీన పరుస్తున్నారన్నారు. మణిపూర్లో ఇద్దరు మహిళలని నగ్నంగా ఊరే గించి హింసించిన మన ప్రధాని మోడీ నోరు విప్ప లేదని, కతువాలో 8 సంవత్సరాల బాలిక అసిఫాను పవిత్ర దేవాలయంలో మత్తు ఇచ్చి వారం రోజులపాటు అత్యాచారం చేసిన దోషులపై కేసు నమోదు చేయడానికి ముందుకు రాలేదని, పైగా ప్రజా సంఘాలు మానవతావాదులు కేసు నమోదు చేయాలని పోరాడుతుంటే బీజేపీ ఎమ్మెల్యేలు కేసు నమోదు చేయవద్దని ర్యాలీలు తీశారని, హత్రాసు గటనలో 19 సంవత్సరాల యువతి ని నలుగురు దుర్మార్గులు పొలం నుంచి లాక్కెళ్ళి అతి కిరాతకంగా అత్యాచారం చేశారన్నారు. ప్రజా సంఘాల పోరాటంతో ఆ నలుగురిని అరెస్టు చేసినా నేరం యువతిపై మో పే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేసిందన్నారు. నాలుగు రోజుల తర్వాత మృతి చెందిన యువతి మృత దేహాన్ని ఆమె తల్లిదండ్రులకు ఇవ్వకుండా వారిని ఇంట్లో బంధించి ఈ విషయాలు బయట చెబితే చంపేస్తామని జిల్లా కలెక్టర్ తో చెప్పించి పోలీసులతో అర్ధరాత్రి ఆ యువతి దహన సంస్కారాలు చేయించారన్నారు. ఇలా అనేకం ఎక్కడ చూసినా బాధితుల పక్షాన కాకుండా నిందితులకు దోషలకు అండగా నిలిచారు ఒకవైపు బేటి బచావో బేటి పడావో అంటూ మహిళా సాధికారతకు అడుగులు వేస్తున్నాము అంటూనే బిల్కీస్ బానో కేసులో అతి కిరాతకులైన దోషులను 11 మందిని దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజున విడుదల చేసి బిల్కీస్ భానుకి మహిళలకి రక్షణ గురించి మాట్లాడవద్దని సందేశం ఇచ్చారని, ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు సుభాషిణి అలీతో పాటు అనేక సంఘాలు ప్రజాస్వామ్యవాదుల పోరాటంతో తిరిగి ఆ నిందితులను జైలుకు పంపించడం జరిగిందన్నారు. స్త్రీలను వంటింటికి పిల్లలు కనడానికి పరిమితం కావాలని చెబుతున్నారన్నారు. స్త్రీలపై హత్యలు అత్యాచారాలు జరిగితే చర్యలు లేవు మూడు దశాబ్దాలుగా పోరాడుతున్న మహిళా రిజర్వేషన్లు అమలుకు నోచుకోలేదని, మహిళల ఓట్ల కోసం 33శాతం మహిళా రిజర్వేషన్ చట్టం చేసిన ఇప్పుడు అమలు చేయలేమని చెబుతున్నారన్నారు. జనగణన నియోజకవర్గాల పునర్విభజన ఈ నిబంధనల వల్ల రాబోయే 10 సంవత్సరాల వరకు రిజర్వేషన్లు అమలు జరిగే అవకాశం లేదని, ధరలు నియంత్రణ చేయలేని ప్రభుత్వం పేదరికాన్ని పెంచుతున్నదని, గత పది సంవత్సరాల్లో మన దేశంలో పేదరికం పెరిగిందని, 140 దేశాలకు గాను మన దేశం స్త్రీల భద్రతలో 126వ స్థానంలో ఉన్నామంటే మన పరిస్థితి అర్థం చేసుకోవచ్చు అందుకే మార్చి 8 చాలా ప్రాధాన్యత కలిగిన రోజు మన హక్కులు కాపాడుకుని పోరాట స్ఫూర్తికి నాందిగా జరుపు కోవాలి "న స్త్రీ స్వాతంత్ర మర్హతి" అనే మనువాద బిజెపి ఆర్ఎస్ఎస్ కబంధహస్తాల నుంచి కాపాడుకోవాలి స్త్రీ అభివృద్ధి చెందని ఏ దేశం ముందుకు పోలేదని చరిత్ర చెబుతున్నది అందుకే దేశ అభివృద్ధికి సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలు పునరంకితం అయ్యేందుకు ఈ మార్చి 8 స్ఫూర్తి కావాలి రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి జిల్లా అధ్యక్షురాలు ఏ మేలమ్మ కార్యదర్శి ఏ నర్మద జిల్లా నాయకురాలు రాధ మరియు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి జూపల్లిపై చర్యలు తీసుకోవాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నియోజకవర్గంలో ఎమ్మెల్యే పార్టీ ఏదో తెలియని దుస్థితిలో జిల్లా ప్రజలు అయోమయంలో ఉన్నారని అలాంటి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని గద్వాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు సమర్థిస్తున్నారని ఇలాంటి వ్యక్తులపై నిజంగా కాంగ్రెస్ పార్టీ ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం లేదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ప్రశ్నించారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో మంత్రి జూపల్లి కృష్ణారావపై కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ మంత్రి జూపల్లి కృష్ణారావుపై ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం లేదని, తీన్మార్ మల్లన్నకు ఒక న్యాయం, మంత్రి జూపల్లి కృష్ణారావుకి ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. అధికారిక కార్యక్రమం కాకుండా ప్రైవేటు కార్యక్రమాలకు హాజరవుతూ గద్వాల ఎమ్మెల్యే ఇంటికి తరచూ వస్తూవెళ్తూ ఉన్నారని, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి నాకు ఎలాంటి సంబంధంలేదని, నేను టీఆర్ఎస్‌లో కొనసాగుతున్నానని చెప్పినప్పటికీ, మంత్రి జూపల్లి ఎమ్మెల్యేతో తరచూ సమావేశాల్లో పాల్గొనడం వెనక అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని, ఇట్లాంటి వ్యక్తులపై కాంగ్రెస్ ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటో తెలపాలన్నారు. ఒకవైపు గద్వాల నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి సమ క్షంలో కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఇప్పుడు కొత్త నాటకానికి తెరలేపారని, నేను కాంగ్రెస్‌లో చేరలేదు ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని ప్రకటన చేస్తున్న ఎమ్మెల్యేపై, గద్వాల ఎమ్మెల్యేకు వత్తాసు పలుకుతూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటున్న మంత్రి జూపల్లి కృష్ణారావుపై త్వరలోనే కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయినా ఇప్పటివరకు నియోజకవర్గంలో విద్య, అభివృద్ధికి నోచుకోవడం లేదని, సరైన రోడ్లులేక సరేనా అభివృద్ధి లేక, ఎక్కడికక్కడ రోడ్లన్నీ గుంతలమయమై, మరొకవైపు పంటలకు సాగునీరు అందక జిల్లా ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చి బాబు, జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు వెంకట్రాములు, గద్వాల మండల నాయకులు నాగరాజు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, ధరూర్, మల్దకల్ మండల ఉపాధ్యక్షులు మునెప్ప, అడివి ఆంజనేయులు, ప్రేమ్ రాజ్, నాయకులు మీసాల క్రిష్టన్న, భూపతి నాయుడు, ఆశన్న, నాగేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సంపత్‌కుమార్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధి కారప్రతినిధి ఎం సీ నందు

నవతెలంగాణ - ధరూర్

నడిగడ్డ ప్రాంత అభివృద్ధికి ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి సంపత్‌కుమార్‌కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధి కారప్రతినిధి ఎం సీ నందు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. అలాగే నడిగడ్డ ప్రాంతానికి మంత్రి పదవి కూడా ఇవ్వాలని నడిగడ్డ ప్రజలు కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జోగులాంబ గద్వాల్ జిల్లా ఏర్పడడానికి అల్లం పూర్ నియోజకవర్గంలో ఉన్న ఎనిమిదో శక్తి పీఠమైన జోగులాంబ అమ్మవారి ఆశీస్సులేనని గుర్తు చేశారు. జోగులాంబ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్య మంత్రినీ వేడుకొనడమే మిటంటే నడిగడ్డ ప్రాంత అభివృద్ధికి ఈ నడిగడ్డ ప్రాంతానికి చెందిన వ్యక్తికే ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి సంపత్‌కు ఎమ్మెల్సీగా ఎన్ను కొని, నడిగడ్డ అభివృద్ధి చెందడానికి మంత్రి పదవిని కూడా ఇవ్వాలని నడిగడ్డ ప్రజల ఆకాంక్ష అన్నారు. జోగులాంబ గద్వాల, అల్లంపూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలవలేదని, బీఆర్ ఎస్ నుంచి ప్రజలు ఓట్లేసి ఎమ్మెల్యేలను గెలిపించారని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదు.. ఇన్ చార్జీలతో జోగులంబ గద్వాల జిల్లా అభివృద్ధి జరుగదని, గతంలో కూడా బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలో జద్చర్ల లక్ష్మారెడ్డికి మంత్రి పద వి ఇచ్చి మహ బూబ్ నగర్‌లో శ్రీనివాస్ గౌడ్‌కి మంత్రి పదవి ఇచ్చారని, కోల్లాపూర్ నియోజక వర్గం నుంచి జూపల్లి కృష్ణారావుకు మంత్రి పదవి మొన్నటికి మొన్న ఇదే బీఆ ర్ఎస్ నుంచి నిరంజన్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చారని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి ఇంత మందికి మంత్రి పదవులు ఇస్తే మరి ఇంతవరకుమా జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఒక్కరికీ కూడా మంత్రిపదవి రాలేదని పేర్కొ న్నారు. మంత్రివర్గ విస్తరణలో జోగులంబ గద్వాల జిల్లాకు మంత్రి పదవి ఇస్తారని ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎదురు చూస్తున్నారన్నారు.



వేసవిలో వచ్చే వ్యాధులు..

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో పలు ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దాహం, డీహైడ్రేషన్, వడదెబ్బ, జీర్ణ సమస్యలు, చర్మ వ్యాధులు వంటి సమస్యలు వేడికి సంబంధించిన ప్రతికూల ప్రభావాలుగా కనిపిస్తాయి.

ఆరోగ్య సమస్యలు..

డీహైడ్రేషన్, వడదెబ్బ అధిక ఉష్ణోగ్రతల వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది, దాంతో శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ లోపించి అలసట, తలనొప్పి, వడదెబ్బ వచ్చే అవకాశం ఉంటుంది.ఎండలో ఎక్కువసేపు ఉన్నప్పుడే కాకుండా, తగినంత నీరు తాగకపోయినా డీహైడ్రేషన్ సమస్య ఏర్పడుతుంది.

ఆస్తమా, ఊపిరితిత్తుల సమస్యలు..

వేసవిలో గాలి పొల్యూషన్ ఎక్కువగా ఉండడం వల్ల ఆస్తమా %ఓ% శ్వాసకోశ వ్యాధులు ఎక్కువగా ప్రభావితం అవుతాయి.ధూళి, పొగ, పొల్యూషన్ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉండటాన్ని నివారించాలి.ఆస్తమా ఉన్నవారు తమ వెంట ఇన్హేలర్, మెడిసిన్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలి.

చర్మ సమస్యలు, అలర్జీలు

చెమట అధికంగా కారడం వల్ల చర్మం మురికితో ముడిపడి ఫంగల్ ఇన్ఫెక్షన్లు, రాషెస్ ఏర్పడతాయి.శోభి మచ్చలు (తినియా వెర్సికలర్) వేసవిలో అధికంగా ప్రబలతాయి.యూవీ రేడియేషన్ కారణంగా చర్మం కమిలిపోవడం, సన్‌బర్న్, మచ్చలు ఏర్పడే ప్రమాదం ఉంది.

విరేచనాలు, కలరా..

వేసవిలో భోజనం త్వరగా పాడవడం, నీటి కాలుష్యం పెరగడం వల్ల విరేచనాలు, కలరా వంటి సమస్యలు వస్తాయి.రహదారి పక్కన ఉన్న ఆహారం, కలుషితమైన నీరు తాగడం వల్ల బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశముంది.

మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, కిడ్నీ సమస్యలు..

వేసవిలో నీటి తగ్గుదల వల్ల మూత్రంలో మలినాలు పేరుకుని యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు (యూటీఐ) సోకే అవకాశం ఉంటుంది. తగినంత నీరు తాగకపోతే కిడ్నీ రాళ్ల ఏర్పడే అవకాశం కూడా ఎక్కువ.

వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

నివారణ చర్యలు

రోజూ కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి. ఒకసారి ఉడికించిన లేదా ఫిల్టర్ చేసిన నీరు తాగాలి. పొడిగా, వేడిగా ఉండే ఆహారాన్ని తగ్గించి, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి. పొల్యూషన్ ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు వెళ్లినప్పుడు మాస్క్ ధరించడం ఉత్తమం. పొడిపోతే ఊపిరితిత్తుల సమస్యలున్నవారు వైద్యుల సూచనల ప్రకారం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎక్కువ నీరు తాగాలి. ఎక్కువ ఉప్పు ఉన్న ఆహారాన్ని తగ్గించాలి. ఎండలో ఎక్కువసేపు ఉండడం వల్ల సన్‌బర్న్, డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి, సన్‌స్క్రీన్ వాడడం, హాట్ టైమ్‌లో బయటికి వెళ్లకుండా ఉండటం మంచిది. హైడ్రేటింగ్ ఫుడ్స్ (కాకర, దోసకాయ, మజ్జిగ, కొబ్బరి నీరు) తినడం వల్ల వేడి తగ్గుతుంది.

వివాహ వేడుకల్లో.. మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ- గట్టు

మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో మాజీ జెడ్పీ టీసీ, బాసు శ్యామల హను మంతునాయుడు హాజరై నూ తన వధూ వరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించారు. ఆమె వెం ట, ఎస్. రాము నాయుడు, టీఆర్ఎస్ వెంకటేష్, వీరారెడ్డి, బాసు గోపాల్, రాయపురం వీరేష్, బాసు బోజ్జయ్య నాయుడు, మాజీ సర్పంచ్ సామెల్, నరసిం హులు, చిన్న హను మంతు, నల్లగట్ల రాముడు తదితరులు పాల్గొన్నారు.